


న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 30 వెల : 4 ఆదివారం 12 జనవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



- పలు నమూనాలు పరిశీలించిన సిఎం
- ఉస్మానియాపై అధికారులతో సమీక్ష
- కార్పొరేట్‌కు దీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం
- ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం

# నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన

హైదరాబాద్,జనవరి11: ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతి పాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక

వివరాలు 2లో

# సిద్దిపేట జిల్లాలో ఘోర విషాదం

- సాగర్ జలాశయంలో పడి ఐదుగురు యువకులు మృతి



సిద్దిపేట, జనవరి 11: సిద్దిపేట జిల్లాలో విషాదం నెలకొంది. వీకెండ్ కావడంతో పర్యటనకు వచ్చి కొండ పోచమ్మ సాగర్ జలాశయంలో పడి ఐదుగురు యువకులు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన ఏడుగురు యువకులు ఉదయం

వివరాలు 2లో



# తెలంగాణలో సంవిధాన్ బచావో కార్యక్రమం

- 27న హాజరుకానున్న రాహుల్, ఖర్గే

/హైదరాబాద్,జనవరి11: కాంగ్రెస్ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఈనెల 27న తెలంగాణ పర్యటనకు రానున్నారని కాంగ్రెస్ హైకమాండ్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావడంతో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించింది. ఈ సందర్భంగా తెలంగాణలో జరగనున్న 'సంవిధాన్ బచావో' ప్రదర్శనలో వారు పాల్గొనబోతున్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇటీవల జరిగిన సమావేశంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరసనలు వ్యక్తం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, జనవరి 26, 2024 నుంచి జనవరి 26,

వివరాలు 2లో

# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

- భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి
- కాంగ్రెస్ దాడిని ఖండించిన కెటిఆర్, హరీష్ రావు

భువనగిరి/హైదరాబాద్,జనవరి11: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారాస భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచెల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ భువనగిరిలోని భారాస కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని యువజన కాంగ్రెస్ కార్య కర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారాస కార్యాలయంపై దాడి చేసి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. అనంతరం కార్యాలయం



ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఇదిలావుంటే యాదాద్రి భువనగిరి జిల్లా భారాస పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యా లయాలపై

వివరాలు 2లో



# కబ్జా భూమల్లో దివ్యాంగుల కాలనీ కట్టాలి: బండి

/సిరిసిల్ల,జనవరి11: ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు కొంపలు ముంచారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపణలు చేశారు. కబ్జా భూములను స్వాధీనం చేసుకొని దివ్యాంగులకు కాలనీ కట్టాలని డిమాండ్ చేశారు. రాజన్నసిరిసిల్ల పర్యటనలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇష్టాను రీతిన మాట్లాడితే సమాజం గుర్తించదని, పదవి ప్రజలు పెట్టిన భిక్ష అని బండి సంజయ్ తెలిపారు. ధరణితో ఓ కుటుంబం లాభపడిందని, కబ్జా భూములు స్వాధీనం చేసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేయొద్దని ఆయన కోరారు. ఈ విషయంలో మా సహకారం ఉంటుందని బండి స్పష్టం చేశారు.



# హైదరాబాద్ తరవాత వరంగల్‌లో రియల్ బూమ్

- క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

/వరంగల్,జనవరి11: హనుమకొండ జిల్లాలో 3వ ఎడిషన్ క్రెడాయి వరంగల్ ప్రాపర్టీ షోను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. క్రెడాయి ప్రాపర్టీ షో మూడవ ఎడిషన్ వరంగల్ లో విజయవంతంగా నిర్వహిస్తున్న క్రెడాయి ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ, కాజీపేట మూడు సిటీలు కలిసి అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు.. ఇటీవలే ఈ ప్రాంతంలో ఆరు వేల కోట్లతో ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రాపర్టీ షో జరుగుతుంది అంటే వరంగల్, హనుమకొండ,

వివరాలు 2లో

# భూభారతితో సమస్యలకు చెక్

- కెసిఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



2లో

# త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

- పార్టీలో పనిచేసిన వారికే పదవులు
- సంక్రాంతి తరవాత మంత్రివర్గ విస్తరణపై స్పష్టత
- దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



2లో

# నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

- డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ
- అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు



2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## సిద్దిపేట జిల్లాలో ఘోర విషాదం

(మొదటి పేజీ తరువాయి)

కొండపోచమ్మ సాగర్ చూసేందుకు వచ్చారు. ఈ క్రమంలో వాళ్లందరూ డ్యామ్‌లో పడి గల్లంతయ్యారు. ఇది గమనించిన స్థానికులు వారిని రక్షించే ప్రయత్నాలు చేశారు. కానీ అప్పటికే ఐదుగురు యువకులు మరణించారు. మిగిలిన ఇద్దరిని సురక్షితంగా కాపాడగలిగారు. మృతులను ధనుష్, లోహిత్, దినేశ్వర్, సాహిల్, జనిత్‌గా గుర్తించారు.

## తెలంగాణలో సంవిధాన్ బచావో కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

2026 వరకు దేశవ్యాప్తంగా 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర'ను చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ యాత్రను విజయవంతం చేయడానికి అన్ని స్థాయిల కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. మహేశ్‌కుమార్ గౌడ్ మంగళ వారం పార్టీ శ్రేణులకు రాసిన లేఖలో, రాజ్యాంగాన్ని మార్చేం దుకు బీజేపీ చేస్తున్న కుట్రలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ చొరవ తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పార్టీ విస్తృత కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ పర్యటనతో తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారు. 'సంవిధాన్ బచావో' ఉద్యమానికి ఈ పర్యటన కీలక మైలురాయిగా నిలుస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొనబోతున్నారు.

## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని ఆక్షేపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న భారాస కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. అరాచకాలకు చిరునామాగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారాస కార్యకర్తలు, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలతో పాటు వారి వెనకున్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. 'ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాడులు చేసే సంస్కృతిని ఎక్కువైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడి చేస్తే, ఆ పార్టీ నాయకులు భౌతికదాడులకు పాల్పడుతున్నారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ ప్రజాపాలన?' అని హరీశ్ రావు ప్రశ్నించారు.

## అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

**మహబూబ్‌నగర్, జనవరి 11:** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భూరెడ్డిపల్లి వద్ద జరిగిన ఈ ప్రమాదంలో అక్కడి కక్కడే ముగ్గురు మృతి చెందగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసు కుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రోడ్డుపై వేగంగా వెళ్తున్న కారు టైర్ బరస్ట్ కావడంతో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. అప్రమత్తమైన లారీ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. ఆ వెనకాల వస్తున్న బస్సు లారీని బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది.

## టెట్ పరీక్షలో గందరగోళం

**- సర్వర్ డౌన్‌తో 150మంది పరీక్షకు దూరం**

**/హైదరాబాద్,జనవరి11:** తెలంగాణలో నిర్వహిస్తోన్న టెట్ పరీక్షలో గందరగోళం నెలకొంది. శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన టెట్ పరీక్షా కేంద్రంలో గందరగోళం చోటు చేసుకుంది. రెండో సెషన్‌లో మధ్యాహ్నం 2గంటలకు మొత్తం 750 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. 467 మంది హాజరయ్యారు. సర్వర్ డౌన్ కారణంగా 150 మంది అభ్యర్థులకు టెట్ పరీక్ష నిలిచిపోయింది. దీంతో పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థుల కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

## నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మా ణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ లను సీఎంకు వివరించిన అధికారులు. పలు మార్పులు, చేర్పులను రేవంత్ రెడ్డి సూచించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం.. ప్రతి ఒక్కరూ ఊరెల్లి నలుగురితో కలవాలి.. ఇక, రాబోయే 50 ఏళ్ల కాలానికి గాను అవసరాలను అంచనా వేసి కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండేలని చూడాలన్నారు. చికిత్స కోసం అన్ని జిల్లాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను డెవలప్ చేయాలని సూచించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

## హైదరాబాద్ తరవాత వరంగల్‌లో రియల్ బూమ్

(మొదటి పేజీ తరువాయి)

కాజీపేట ప్రాంత వాసులు తాము కోనాలనుకున్న ప్రాపర్టీ ఎక్కడికో వెళ్లకుండా ఇక్కడే మనకి నచ్చింది తీసుకోవచ్చున్నారు . ఉత్తర దక్షిణ భారతదేశంలో కలిపే రైల్వే జంక్షన్లు వరంగల్ లో ఉన్నాయని, రాబోయే కాలంలో వరంగల్ నగరానికి ఎయిర్‌పోర్ట్ రాబోతుందని, వైద్య రంగంలో కాకతీయ మెడికల్ కాలేజి ఎంజీఎం లాంటి ప్రభుత్వ హాస్పిటల్ లు ఉన్నాయన్నారు. కాకతీయ యూనివర్సిటీ , నిట్ లాంటి విద్యాసంస్థలు ఉన్నాయని, టెంపుల్ టూరిజం లో సమ్మక్క సారలమ్మ ఆలయం , రామప్ప ఆలయం ,వెయ్యి స్థంభాల గుడి ఉన్నాయన్నారు. వరంగల్ హనుమ కొండ కాజీపేటలో మరింత అభివృద్ధి చెందడానికి చుట్టూ జాతీయ రహదారులు ఉన్నాయని, క్రెడాయి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతానన్నారు. నియోజకవర్గ రెండు మండలాలు ఈ జిల్లాలో ఉన్నాయి..నేను జిల్లా మంత్రిగా మీకు అండగా ఉంటానని పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ఛైర్పర్సన్ బండా ప్రకాశ్ , ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ మేయర్ గుండు సుధారాణి,కూడా ఛైర్మన్ ,ఇనగాల వెంకట్ రామిరెడ్డి , క్రెడాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

## భూభారతితో సమస్యలకు చెక్

- **కెసిఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు**
- **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**/నల్గొండ,జనవరి11:** ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపుదిద్దుకుంటుదన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధనలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15 లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు. త్వరలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద కుటుంబాన్ని ఒక యూనిట్‌గా ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఆ కుటుంబం తప్పని సరిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఉండాలని.. అంతకుమించి నిబంధనలు ఏమీ ఉండవని చెప్పారు. భూ భారతి విషయంలో చాలా పకడ్బందీగా చర్యలు ఉంటాయని అన్నారు. ఏపీ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చిన ఫిర్యాదులు ఆరోపణలపై శాఖా పరమైన విచారణ జరుగుతోందని చెప్పారు. 2025 భూ భారతి చట్టంలో ల్యాండ్ అప్పీలు అధారిటీని ప్రత్యేకంగా అమలు జరుపుతున్నామని చెప్పారు. సమగ్ర సర్వేపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 59 జీఓ ద్వారా కోట్లాది రూపాయల విలువైన భూములు పిక్ షర్ట్‌లకు కట్టబెట్టే ప్రయత్నం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 59 జీఓ పేరుతో జరిగిన దోపిడీని అడ్డుకుంటామని చెప్పారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.



## త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

- **పార్టీలో పనిచేసిన వారికే పదవులు**
- **సంక్రాంతి తరవతా మంత్రివర్గ విస్తరణపై స్పష్టత**
- **దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం**
- **మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**/హైదరాబాద్,జనవరి11:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తాయన్నారు. కార్పొరేషన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు.కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. యితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకొచ్చారు. ఇప్పుడు అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్వయంగా మంత్రి వర్గ విస్తరణపై ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.



## నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

- **డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ**
- **అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు**




**/నల్లగొండ, జనవరి 11:** అక్రమ వసూళ్లు, కిందిస్థాయి సిబ్బంది వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలపై నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు పడింది. గంజి కవితను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత స్థానంలో శ్రీనివాస్ రావుకు పోస్టింగ్ ఇచ్చారు. సమగ్ర విచారణ అనంతరం కవితపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్రమాలు, వసూళ్లకు పాల్పడుతున్నారని కవితపై ఆరోపణలు ఉన్నాయి. సొంత సిబ్బంది నుండి సైతం భారీగా వసూళ్లు చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత 15 రోజులుగా కవిత అక్రమాలపై రాష్ట్ర నిఘా విభాగం దృష్టి పెట్టింది. రేషన్, గుట్కా మాఫీయా నుంచి అక్రమ వసూళు ౹౹, కింది స్థాయి సిబ్బంది వద్ద కూడా చేతివాటం ప్రదర్శించినట్టు నిర్ధారణ అయినట్లు సమాచారం. కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలుపంచుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కవిత షాడో టీమ్ పైనా విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారుల విచారణలో విస్తుపోయే నిజాలు వెల్లడవుతున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లాకు 2017 సంవత్సరంలో డీఎస్పీ కేడర్ అధికారిగా పోస్టింగ్‌పై వచ్చిన గంజి కవిత ఏడేండ్లుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్లకుండా తన పలుకుబడిని ఉపయోగించి తిష్ఠ వేశారు. ఈ క్రమంలో అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఇతర పోలీస్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు మూడు నెలలకు ఒక అధికారిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు రిపోర్ట్‌లు ఇస్తూ తాను నిజాయితీ గల అధికారిగా వారిని నమ్మించి మన్ననలు పొందుతున్నారని లేఖలో పేర్కొన్నారు. నల్లగొండ, సూర్యాపేట రెండు జిల్లాలకు ఉన్నతాధికారిగా ఉంటూ ప్రభుత్వం నుంచి పోలీస్ సిబ్బందికి వచ్చే అలవెన్స్‌లు, ఇతర గ్రాంట్లను వారికి ఇవ్వకుండా కాజేస్తున్నట్లు ఆరోపించారు. ఇంటెలిజెన్స్ శాఖ నుంచి జిల్లాకు ప్రతి నెలా రూ. 35 వేలు ఎస్ఆర్ రూపంలో రెండు జిల్లాలకు కలిసి రూ.70 వేలు కేటాయిస్తుండగా, గత ఐదు సంవత్సరాల నుంచి సిబ్బందికి ఇవ్వకుండా ఆ అధికారే తీసుకుంటున్నట్లు సమాచారం.

## ఈ ఏడాది భారత్ వృద్ధిరేటు అంతంటే.. తేల్చేసిన ఐఎంఎఫ్




**అమెరికా** :అంతర్జాతీయంగా స్థిరంగా అభివృద్ధి కొనసాగుతున్నా 2024-25లో భారత వృద్ధిరేటు స్వల్పంగా బలహీన పడవచ్చునని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా పేర్కొన్నారు. అమెరికా వాణిజ్య విధానం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రాంతీయంగా విభేదాలు ఉన్నా, గ్లోబల్ వృద్ధిరేటు నికరంగా ఉంటుదన్నారు. భారత వృద్ధిరేటు బలహీన పడటానికి కారణాలేమీ చెప్పలేదు. ఐఎంఎఫ్ వరల్డ్ ఎకానమీ ఔట్‌లుక్ ప్రకారం అమెరికా వృద్ధిరేటు అంచనాలకన్నా మెరుగ్గా ఉంటుందని చెప్పారు. ఈయూ అభివృద్ధి నిలిచిపోతుందన్నారు.బ్రెజిల్ ఆర్థిక వ్యవస్థపై అధిక ద్రవ్యోల్బణం ప్రభావం చూపుతుందని ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా అన్నారు. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద రెండో ఆర్థిక వ్యవస్థ చైనాలో ప్రతికూల ద్రవ్యోల్బణం నెలకొందన్నారు. దేశీయంగా డిమాండ్లకు సవాళ్లు ఎదురవుతాయని చెప్పారు. అన్ని రకాల చర్యలు తీసుకున్నా తక్కువ ఆదాయ దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్ట్ ట్రంప్ ప్రభుత్వం అమలు చేసే సుంకాలు, పన్నులు, నియంత్రణ నిబంధనలను అమల్లోకి తెచ్చినా ప్రతికూల ప్రభావం ఉంటుందన్నారు.ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నది. ద్రవ్యోల్బణంపై పోరుకు వడ్డీరేట్లు కూడా తగ్గించాల్సి ఉంటుంది. ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్న డొనాల్డ్ ట్రంప్.. మెక్సికో, చైనా, కెనడాలపై అదనపు సుంకాలు, పన్నులు ఉంటాయని హెచ్చరించారు.

## కన్నౌజ్ రైల్వేస్టేషన్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు




**లక్నో** :కన్నౌజ్ రైల్వేస్టేషన్ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కుప్పకూలిన ప్రవేశం ద్వారం పైకప్పు శిథిలాలను రెస్క్యూ టీమ్స్ తొలగిస్తున్నాయి. ఇప్పటివరకు రక్షణ బలగాలు శిథిలాల కింది నుంచి 23 మందిని వెలికితీశాయి. వారిలో స్వల్పంగా గాయపడిన 20 మంది కన్నౌజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుత ున్నారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని మెరుగైన చికిత్స నిమిత్తం లక్నో ఆస్పత్రి తరలించారు. శిథిలాల కింద చిక్కుకున్న మిగతా వారిని కూడా రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కన్నౌజ్ రైల్వేస్టేషన్ ముందుభాగాన్ని మరింత ఆధునీకరించడం కోసం ప్రవేశం ద్వారం దగ్గర భారీ పైకప్పు నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో కూలీలు పనిలో ఉండగానే పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆస్పత్రిలో క్షతగాత్రులు చికిత్స పొందుతున్న దృశ్యాలను, ప్రమాదం జరిగిన ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్న దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

## రాజ్ ఠాక్రే స్నేహితుడు.. ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదు: దేవేంద్ర ఫడ్నవీస్



**ముంబై:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఎన్ఎస్ అధ్యక్షుడు రాజ్ ఠాక్రే తమకు స్నేహితుడని తెలిపారు. అయితే శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన ఠాక్రేలతో బీజేపీ సంబంధం గురించి మీడియాతో దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడారు. 'గతంలో ఉద్ధవ్ ఠాక్రే హితుడు. ఇప్పుడు రాజ్ ఠాక్రే ఒక స్నేహితుడు. కానీ ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదు' అని అన్నారు.కాగా, అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఉద్ధవ్ ఠాక్రేను కలవడం గురించి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ వివరణ ఇచ్చారు. ప్రతీకార రాజకీయాలకు తాను పాల్పడనని తెలిపారు. అందరి నాయకులతో సానుకూలంగా వ్యవహరిస్తానని అన్నారు.మరోవైపు ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ఇటీవల ఆర్ఎస్ఎస్‌ను ప్రశంసించడంపై దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ఆయన చాలా తెలివైన వారని అన్నారు. ప్రతిపక్షాలు ప్రచారం చేసిన అబద్ధాలను ఆర్ఎస్ఎస్ ఎలా అధిగమించిందో అన్నది అనుభవజ్ఞుడైన ఆ నేత గ్రహించారని తెలిపారు. శరద్ పవార్, అజిత్ పవార్ తిరిగి కలుస్తారన్న ఊహాగానాలపై మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా జరుగవచ్చని అన్నారు.

## రమేశ్ బిధూరీయే బీజేపీ సీఎం అభ్యర్థి.. రెండు రోజుల్లో ప్రకటన : అర్వింద్ కేజ్రీవాల్



**ఢిల్లీ** :ఇటీవల ఢిల్లీ సీఎం అతిషి సింగ్ గురించి, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రమేశ్ బిధూరీ నే బీజేపీ తన సీఎం అభ్యర్థిగా ప్రకటించనుందట. ఈ విషయాన్ని ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ వెల్లడించారు. రాబోయే ఒకటి రెండు రోజుల్లో బీజేపీ తన సీఎం అభ్యర్థిగా రమేశ్ బిధూరీ పేరును అధికారికంగా ప్రకటించనున్నట్టు తమకు సమాచారం ఉన్నదని కేజ్రీవాల్ చెప్పారు. 'బీజేపీ సీఎం అభ్యర్థిగా ప్రకటితం కాబోతున్న రమేశ్ బిధూరీకి నా అభినందనలు. అయితే ఆయన ఒక ఎంపీగా ఢిల్లీ అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలి. ఢిల్లీ పట్ల ఆయనకున్న విజన్ ఏమిటో వెల్లడించాలి. ఆయన పేరును బీజేపీ అధికారికంగా ప్రకటించిన తర్వాత ఢిల్లీ ప్రజల ముందు బీజేపీ, ఆప్ సీఎం అభ్యర్థుల మధ్య చర్చ జరగాలి' అని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. కాగా ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఫలితాలు వెల్లడించనున్నారు.

## రాహుల్‌జీ.. మీ విద్యార్థి నాయకుల చిల్లర పనికి సమాధానం చెప్పు.. యాదాద్రి ఘటనపై ఏనుగుల రాకేశ్‌రెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్** :యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకుల దాడిని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి ఖండించారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఒక జాతీయ పార్టీ విద్యార్థి విభాగం చేయాల్సిన పని ఇదేనా? అని ప్రశ్నించారు.ప్రతిపక్ష పార్టీల ఆఫీసులు పలగ్గొట్టుడు, ప్రతిపక్ష పార్టీల కార్య కర్తలపై కర్రలతో దాడి చేయడం.

## రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో యాపిల్ జ్యూస్ తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?



**హైదరాబాద్** :మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉండే పండ్లలో యాపిల్ పండ్లు కూడా ఒకటి. మనకు మార్కెట్‌లో యాపిల్ పండ్లు ఎప్పుడు అయినా సరే విరివిగా లభిస్తాయి. దేశీయ యాపిల్ పండ్లతోపాటు విదేశీ యాపిల్స్ సైతం మనకు అందుబాటులో ఉన్నాయి. ఈ క్రమంలోనే ఎవరి స్థోమతకు తగినట్లు వారు యాపిల్ పండ్లను కొనుగోలు చేసి తింటుంటారు. అయితే యాపిల్ పండ్లు ఖరీదు ఎక్కువగా ఉంటాయి. కనుక కేవలం జ్వరం వచ్చినప్పుడు లేదా హాస్పిటల్‌లో ఉన్నవారి కోసం మాత్రమే ఈ పండ్లను కొని తింటుంటారు. కానీ యాపిల్ పండ్ల నుంచి జ్యూస్ తీసి రోజూ ఉదయం సేవించాలి. రోజూ ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో యాపిల్ జ్యూస్‌ను తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. యాపిల్ జ్యూస్‌తో అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు.

గుండె పనితీరుకు..యాపిల్ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. యాపిల్ పండును రోజూ ఒకటి తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే ఉండదు.. అనే సామెతను అందరూ వినే ఉంటారు. అది అక్షరాలా సత్యం అనే చెప్పవచ్చు. యాపిల్ జ్యూస్‌ను తాగుతున్నా కూడా అలాంటి ప్రయోజనమే కలుగుతుంది. ఈ పండ్ల జ్యూస్‌ను సేవించడం వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గిపోతాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.అధిక బరువు ఉన్నవారు..అధిక బరువు ఉన్నవారు రోజూ యాపిల్ జ్యూస్‌ను తాగితే మంచిది. దీని వల్ల ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనలో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. డయాబెటిస్ ఉన్నవారు సైతం రోజూ యాపిల్ జ్యూస్‌ను సేవిస్తుంటే ఎంతో మేలు జరుగుతుంది. యాపిల్ జ్యూస్‌లో ఉండే సమ్మేళనాలు రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. యాపిల్ జ్యూస్‌ను రోజూ సేవించడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు సైతం తగ్గిపోతాయి. దీంతో ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు.చర్మ ఆరోగ్యానికి ..యాపిల్ జ్యూస్‌ను రోజూ సేవిస్తుంటే చర్మం సైతం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మ కాంతి పెరిగి మృదువుగా మారుతుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే యాపిల్ జ్యూస్‌ను తాగితే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గుండెల్లో మంట ఉండదు. పొట్టలోని గ్యాస్ సైతం తగ్గుతుంది. దీంతో కడుపు ఉబ్బరం నుంచి బయట పడవచ్చు. అలాగే మలబద్దకం కూడా ఉండదు. యాపిల్ జ్యూస్‌ను రోజూ తాగుతుంటే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు వెల్లడైంది.

## మహిళ దారుణ హత్య.. 10 నెలలుగా ఫ్రిజ్‌లోనే మృతదేహం..!

**మధ్యప్రదేశ్** :సాధారణంగా హత్య జరిగితే వెంటనే విషయం బయటికి వస్తుంది. అరుదుగా కొన్ని కేసుల్లో హత్య విషయం వెలుగులోకి రావడానికి మూడు నాలుగు రోజులు పడుతుంది. కానీ ఓ హత్య విషయం బయటికి రావడానికి మాత్రం ఏకంగా 10 నెలల సమయం పట్టింది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని దెవాస్ జిల్లా ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. ఆమెతో ఐదేళ్లపాటు సహజీవనం చేసిన వ్యక్తే ఆమెను హత్యచేశాడు. ఆపై మృతదేహాన్ని ఫ్రిజ్‌లో కుక్కి పారిపోయాడు. 10 నెలల క్రితం జరిగిన ఈ హత్య విషయం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది.

వివరాల్లోకి వెళ్తే.. దెవాస్‌జిల్లా (బ్యాంక్‌నోట్ (ప్రెస్) పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావన్ కాలనీలో ధీరేంద్ర శ్రీవాస్తవ్ అనే వ్యక్తికి ఒక ఇల్లు ఉంది. అతను ఆ ఇంటిని అద్దెకు ఇచ్చి ఇండోర్‌లోని మరో ఇంట్లో ఉంటున్నాడు. చాలా కాలంగా ఆ ఇంట్లో అద్దెకు ఉన్న సంజయ్ పటిధార్ అనే వ్యక్తి కొన్ని నెలలుగా కనిపించడం లేదు. ఇంటికి తాళం వేసి కనిపించకుండా పోయాడు. దాంతో ఇటీవల ధీరేంద్ర ఆ ఇంటిని బల్‌బీర్ రాజ్‌పుత్ అనే మరో వ్యక్తికి అద్దెకిచ్చాడు.ఈ నెల 8న మారు తాళంతో తలుపుతీసి బల్‌బీర్‌కు ఇంటిని చూపించి మళ్లీ తాళం వేసుకున్నాడు. శుక్రవారం ఇంటిని శుభ్రం చేసుకునేందుకు బల్‌బీర్ రాజ్‌పుత్ రావడంతో ధీరేంద్ర



అతడికి తాళాలు ఇచ్చాడు. ఇంటిని శుభ్రం చేస్తూ ఫ్రిజ్ డోర్ తెరిచిన బల్‌బీర్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. ఎందుకంటే ఆ ఫ్రిజ్‌లోంచి ఓ మహిళ మృతదేహం బయటపడింది. దాంతో వెంటనే ఇంటి ఓనర్ ధీరేంద్రకు సమాచారం ఇచ్చాడు.ధీరేంద్ర ఫిర్యాదు మేరకు ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బల్‌బీర్ కంటే ముందు ఆ ఇంట్లో అద్దెకున్న సంజయ్ పటిధార్‌ను దొరకబట్టుకుని విచారించడంతో నేరం అంగీకరించాడు. తనతో సహజీవనం చేసిన ప్రతిభ అలియాస్ పింకీని తానే హత్య చేశానని చెప్పాడు. ఇంట్లోంచి దుర్వాసన రాకుండా ఫ్రిజ్ ఆన్ చేసి మృతదేహాన్ని ఫ్రిజల్‌లో పెట్టానని, ఆ తర్వాత ఇంటికి తాళం వేసి వెళ్లిపోయానని తెలిపాడు.అయితే చాలాకాలంగా సంజయ్ ఇంటికి తాళం వేసి ఉంచడం, ఇంటి అద్దె చెల్లించకపోవడంతో ధీరేంద్ర ఈ నెల 8న మారు తాళంచెవితో తాళం తీసి బల్‌బీర్‌కు ఇల్లును చూపించాడు. బల్‌బీర్ ఈ నెల 10న వస్తానని చెప్పడంతో ఇంట్లో కరెంట్ ఆఫ్ చేసి తాళం వేశాడు. దాంతో కూలింగ్ తగ్గిపోయి మృతదేహం కుళ్లింది. ఇంట్లో అడుగుపెట్టగానే దుర్వాసన వస్తుండటంతో బలబీర్ ఫ్రిజ్ డోర్ తీసి చూశాడు. దాంతో పింకీ మృతదేహం బయటపడింది.కాగా, పింకీ తమకు మార్చి నెల నుంచి కనిపించలేదని, ఆమె ఎక్కడికెళ్లిందని అడిగితే పుట్టింటికి వెళ్లిందని సంజయ్ చెప్పేవాడని, ఆ తర్వాత కొన్నాళ్లకు సంజయ్ కూడా ఇంటికి తాళం వేసి కనిపించకుండా పోయాడని పోలీసుల విచారణలో స్థానికులు వెల్లడించారు. ప్రస్తుతం పోలీసులు నిందితుడిని కోర్టులో హాజరుపర్చి జైలుకు తరలించారు.అందుకే చంపాడట..పింకీతో తాను ఐదేళ్లపాటు సహజీవనం చేశానని, ఆమె తరచూ పెళ్లి చేసుకోమని ఒత్తిడి తేవడంతో వినోద్?దవే అనే వ్యక్తి సాయంతో చంపేశానని పోలీసుల విచారణలో సంజయ్ పటిధార్ చెప్పాడు. దాంతో పింకీ హత్యలో సంజయ్‌కి సహకరించిన వినోద్ దవే కోసం పోలీసులు గాలించారు. అయితే దవే అప్పటికే మరో కేసులో రాజస్థాన్‌లోని జైలులో ఉన్నాడని గుర్తించారు. దవే అప్పగింతపై రాజస్థాన్? పోలీసులతో గుతున్నాయన్నారు.

## డార్క్ చాక్లెట్లను తరచూ తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?



**హైదరాబాద్** :చాక్లెట్లు అంటే ఇష్టం ఉండనిది ఎవరికి చెప్పండి. చిన్నారుల నుంచి పెద్దల వరకు చాలా మంది వాటిని ఇష్టంగా తింటారు. అయితే చాక్లెట్లలో అనేక రకాలు ఉంటాయి. కానీ డార్క్ చాక్లెట్లు మాత్రం ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిల్లో కొకొవా అధికంగా ఉంటుంది. చక్కెర స్థాయిలు తక్కువగా ఉంటాయి. అలాంటి చాక్లెట్లను తింటే మన ఆరోగ్యానికి మేలు జరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్లలో అనేక పోషకాలు ఉంటాయి. పలు విటమిన్లు, మినరల్స్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. కనుక డార్క్ చాక్లెట్లను తరచూ తింటే ఆరోగ్య పరమైన లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు. డార్క్ చాక్లెట్లను తింటే అసలు ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.గుండె పోటు వచ్చే చాన్స్ తగ్గుతుంది..డార్క్ చాక్లెట్లలో ఫ్లేవనాల్స్ అనబడే సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండెకు ఎంతగానో మేలు చేస్తాయి. రక్తనాళాలను ప్రశాంత పరుస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫలితంగా బీపీ తగ్గుతుంది. దీని వల్ల వాపులు తగ్గుతాయి. దీంతో గుండె పోటు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనం ప్రకారం డార్క్ చాక్లెట్లను తరచూ తినే వారిలో గుండె పోటు వచ్చే చాన్స్ 37 శాతం వరకు తక్కువగా ఉంటుందని తేల్చారు. అలాగే గుండె జబ్బులు వచ్చే అవకాశాలు 29 శాతం వరకు తగ్గుతాయని చెప్పారు. కనుక డార్క్ చాక్లెట్లను తరచూ తింటుంటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.అధిక కొలెస్ట్రాల్..ప్రస్తుతం చాలా మంది అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే డార్క్ చాక్లెట్లను తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయని సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడైంది. డార్క్ చాక్లెట్లలో ఉండే కొకొవా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తుందని తేల్చారు. దీంతో కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయని వారు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారికి డార్క్ చాక్లెట్లు ఎంతో మేలు చేస్తాయని వారు అంటున్నారు. వీటిని తింటే డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడైంది. డార్క్ చాక్లెట్లను తినడం వల్ల ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో డయాబెటిస్ అదుపులోకి వస్తుంది.మూడ్ మారుతుంది..డార్క్ చాక్లెట్లు ప్రీ బయోటిక్ ఆహారం జాబితాకు చెందుతాయి. అందువల్ల వీటిని తింటే జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. డార్క్ చాక్లెట్లను తింటే మూడ్ మారుతుంది. ఒంటరితనం ఫీల్ అయ్యే వారు డార్క్ చాక్లెట్లను తింటే డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి నుంచి బయట పడవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. డార్క్ చాక్లెట్లను తింటే డిప్రెషన్ బారిన పడిన వారిలో 85 శాతం మేర ప్రభావం చూపిస్తాయని తేలింది. కనుక మూడ్ బాగా లేనివారు, ఒత్తిడి, ఆందోళన ఉన్నవారు డార్క్ చాక్లెట్లను తింటుండాలి. ఇక వీటిని తింటే శరరీంలో అవుతాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఖాళీ అవుతున్న హైదరాబాద్... హైవేలపై వాహనాల వరద!




**హైదరాబాద్ :**సంక్రాతి మొదలైందంటే.. నిత్యం ఇసుకేస్తే రాళనంతగా అన్నట్లుగా వాహనాలతో రద్దీగా ఉండే హైద రాబాద్ రోడ్లు నిర్మానుష్యంగా మారిపోతుంటాయి.సంక్రాతి మొదలైందంటే.. నిత్యం ఇసుకేస్తే రాళనంతగా అన్నట్లుగా వాహనాలతో రద్దీగా ఉండే హైదరాబాద్ రోడ్లు నిర్మానుష్యంగా మారిపోతుంటాయి. నగరవాసులు గరిష్టంగా తమ తమ గ్రామాలకు పయణమై వెళ్తుంటారు. పైగా ఈ సారి శనివారం, ఆదివారం కూడా కలిసి రావడంతో సుమారు వారం రోజుల వరకూ ఊరిలో ఎంజాయ్ చేయనున్నారు.అవును... సంక్రాంతి పండగ సందర్భంగా హైదరాబాద్ నగరవాసులు వాహనాల్లో సొంతూళ్లకు క్యూ కట్టారు. దీంతో.. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డెక్కాయి. ఈ క్రమంలో ప్రధానంగా హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం నుంచీ రద్దీ పెరిగింది. అబ్దులాపూర్ మెట్ ఔటర్ రింగ్ రోడ్ వద్ద శనివారం భారీగా ట్రాఫిక్ జాం నెలకొన్న పరిస్థితి.టోల్ గేట్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరుతున్నాయి. దీంతో.. టోల్ గేట్ల వద్ద రద్దీ తగ్గించేందుకు పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా.. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను దారి మళ్లిస్తున్నారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆధ్వర్యంలో ఈ రద్దీ నివారణకు చర్యలు తీసుకుంటున్నారు.ఈ క్రమంలో చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. ఈ సమయంలో 10 టోల్ బూత్ ద్వారా ఏపీ వైపు వెళ్తున్నవారిని సిబ్బంది తొలుత పంపించేస్తుండగా.. హైదరాబాద్ వైపు వస్తున్న వారిని 6 గేట్ల ద్వారా పంపిస్తున్నారు. శని, ఆదివారాల్లో పరిస్థితి ఇలానే ఉండే అవకాశం ఉందని అంటున్నారు.అదేవిధంగా... చౌటుప్పల్ చౌరాస్తాలో అండర్ పాస్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ జాం భారీగా ఏర్పడుతున్న వేళ.. పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్నారు. మరోవైపు ప్రయాణికులతో ఎంజీబీఎస్, జేబీఎస్, ఎల్బీనగర్, దిల్ సుఖ్ నగర్ బస్టాండ్లు కిటకిట లాడుతున్నాయి.ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విషయానికొస్తే... ఎన్టీఆర్ జిల్లాలోని కీసర టోల్ ప్లాజా వద్ద రద్దీ నెలకొంది. దీంతో... వాహనాలు నెమ్మది గా కదులుతున్నాయి. విజయవాడ వైపు వెళ్లే కార్లు, ఇతర వాహనాలతో నందిగామ "వై" జంక్షన్ ఏర్పడింది.

# ఆ నగరంలో అనారోగ్యం నిషిద్ధం... ఇది మేయర్ మార్కు వెటకారం!



**హైదరాబాద్ :**అయితే... తాజాగా ఓ నగరంలో మాత్రం అనారోగ్యం నిషిద్ధం అంటూ మేయర్ ఉత్తర్వులు జారీ చేశారు.సాధారణంగా... ఇక్కడ ఇతరులకు ప్రవేశం నిషిద్ధం అని.. ఇది పులులు సంచరించే ప్రాంత, పర్యాటకులు నిషిద్ధం అని.. ఇక్కడ చెత్త వేయొద్దని.. అక్కడ మూత్రం పోయొద్దని.. ఇలా రకరకాల నిషిద్ధాలు నిత్యం ఏదో మూల చూస్తూనే ఉంటాం. అయితే... తాజాగా ఓ నగరంలో మాత్రం అనారోగ్యం నిషిద్ధం అంటూ మేయర్ ఉత్తర్వులు జారీ చేశారు.అవును... వైద్య సాయం అవసరమయ్యే ఎలాంటి అనారోగ్యానికి లోనవ్వొద్దు.. ముఖ్యంగా అత్యవసర చికిత్స అవసరమయ్యే ఎలాంటి అనారోగ్యం బారినా పడోద్దు.. ఈ పట్టణంలో ప్రజలు అనారోగ్యానికి గురికావడం నిషిద్ధం అంటూ మేయర్ ఆంటోనియో టార్చియా ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పుడు ఈ విషయం నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది.అక్కడితో ఆగని ఆయన.. మరికొన్ని కండిషన్స్ ప్రకటించారు. ఇందులో భాగంగా... ఇల్లు వదిలి బయట ప్రాంతాల్లో ప్రయాణించవద్దని.. ఆటలు నేర్చుకోవద్దని.. గృహ ప్రమాదాల నివారణలో భాగంగా హానికారకమైన ఎలాంటి కార్యక్రమాలూ నిర్వహించొద్దని.. ఎక్కువసేపు కదలకుండా కూర్చోవద్దని చెబుతూ సదరు మేయర్ ఏకంగా ఆర్డినెన్స్ జారీ చేశారు.
మరోవైపు ఆ ప్రాంతానికి పర్యాటకులను ఆహ్వానించిన ఆయన... తమ ప్రాంతంలో ఓ వారం పాటు నివసించండి కానీ సురక్షితంగా ఉండండి అని కోరారు. అందుకు గల కారణాన్ని వెల్లడిస్తూ.. ఆరోగ్యం పాడైతే ఎలాంటి వైద్య సేవలు కావాలన్నా సుమారు 45 కిలో మీటర్ల దూరం వెళ్లల్సి ఉంటుందని వారిని హెచ్చరించారు.ఈ ఘటన దక్షిణ ఇటలీలోని కాలాబ్రియా ప్రాంతంలోని చిన్న టౌన్ అయిన బెల్కాస్ట్రో లో చోటు చేసుకుంది. నగరానికి పెద్ద దిక్కైన మేయరే స్వయంగా ఇలాంటి ఆదేశాలివ్వడం అక్కడి ప్రజలకు షాకింగ్ మారింది. అయితే.. దీని వెనుక ఓ ఆసక్తికర కారణం ఉంది.. తన ఆగ్రహాన్ని ఆయన ఇలా వ్యక్తపరిచినట్లు తెలుస్తోంది.వాస్తవానికి బెల్కాస్ట్రో అనే చిన్న పట్టణంలో మొత్తం జనాహ్ 1,300 మంది కాగా.. వారికి ఉన్నది ఒకే ఒక్క చిన్న ఆరోగ్య కేంద్రం. పైగా అక్కడ వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండరట. ఇక అత్యవసర పరిస్థితి వస్తే సుమారు 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాటంజారో నగరానికి వెళ్లలట. ఈ సమయపై ఆయన ఎన్నో సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారంట.అయినప్పటికి ప్రయోజనం లేకపోయేసరికి ఇలా మేయర్ వ్యంగ్య ప్రకటన చేసినట్లు చెబుతున్నారు. ఇది ఆరోగ్య అధికారులపై మేయర్ కు ఉన్న ఆగ్రహమే అని చెబుతున్నారు. మరి ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయంలో స్పందించి..

# 2025లో భారత ఆర్థిక వ్యవస్థపై.. ఐఎంఎఫ్ ఎండీ కీలక వ్యాఖ్యలు!



**అమెరికా :**ఇందులో భాగంగా... ప్రపంచవ్యాప్తంగా కూడా అమెరికా అనుసరించే వాణిజ్య విధానం ఆధారంగా కొంత అనిశ్చితి ఉంటుందని ఎండీ వ్యాఖ్యానించారు.త్వరలో అమెరికా తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారే అవకాశం ఉందని చెప్పుకుంటున్న వేళ.. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) నుంచి ఓ కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... ప్రపంచవ్యాప్తంగా కూడా అమెరికా అనుసరించే వాణిజ్య విధానం ఆధారంగా కొంత అనిశ్చితి ఉంటుందని ఎండీ వ్యాఖ్యానించారు.అవును... అమెరికా అనుసరించే వాణిజ్య విధానం ఆధారంగా ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలో కొంత అనిశ్చితి ఉంటుందని చెప్పిన ఐఎంఎఫ్ ఎండీ క్రిస్టాలినా జార్జివా... ఈ ఏడాది భారత ఆర్థిక వ్యవస్థ కొంచెం బలహీనమయ్యే అవకాశం ఉందని అన్నారు. తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.ఇందులో భాగంగా... ఆర్థిక వృద్ధిలో తాము ఊహించిన అగ్రరాజ్యం అమెరికా కొంచెం మెరుగ్గా ఉండే అవకాశం ఉంది అని చెప్పిన క్రిస్టాలినా జార్జివా... యూరోపియన్ యూనియన్ మాత్రం ప్రస్తుతం ఉన్న స్థాయికే పరిమితం కావొచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలోనే.. భారత ఆర్థిక వ్యవస్థపైనా కామెంట్ చేశారు.ఇందులో భాగంగా... స్థిరమైన ప్రపంచ వృద్ధి ఉన్నప్పటికీ భారత ఆర్థికవ్యవస్థ కొద్దిగా బలహీనపడే అవకాశం ఉందని తాను భావిస్తున్నట్లు ఐఎంఎఫ్ ఎండీ వెల్లడించారు. అయితే... అందుకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం ఆమె వెల్లడించలేదు. మరోపక్క బ్రెజిల్ మాత్రం కొంత ఎక్కువ ద్రవ్యోభణాన్ని ఎదుర్కోవచ్చని క్రిస్టాలినా జార్జివా అన్నారు.ఇదే సమయంలో అమెరికా తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనాలో ద్రవ్యోల్బణం పలు సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉందని.. ఇందులో భాగంగా.. దేశీయ డిమాండ్, ఒత్తిడి తదితర సవాళు చైనాలో కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. ఇదే క్రమంలో... ఈ ఏడాదిలో ఆర్థిక విధానాలు చాలా అనిశ్చితిగా ఉండే అవకాశం ఉందని ఆమె అంచనా వేశారు.కాగా... గత ఏడాది జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్.. ఈ నెల 20న అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చెయనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో... భారత్ ను సుంకాల రాజు అని గతంలో అభ్వర్ణించిన ఆయన... చైనా, మెక్సికో, కెనడా వంటి దేశాలపై అదనపు టారిఫ్ లు విధించనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు!

# ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం రూ.55 కే పెట్రోల్, డీజిల్!



**అమరవతి:**గత దశాబ్ద కాలంలో కేంద్రంలోని ఎన్డీయే కూటమి పాలనలో పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయనే విమ ర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్న సంగతి తెలిసిందేగత దశాబ్ద కాలంలో కేంద్రంలోని ఎన్డీయే కూటమి పాలనలో పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయనే విమర్శలు పెద్ద ఎ త్తున వినిపిస్తున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయ మార్కెట్ లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ భారత్ లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించే ఆలోచన మోడీ సర్కార్ చే యడం లేదని అంటున్నారు. ఈ సమయంలో ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది.అవును... నూతన సంవత్సరంలో ఏపీ సర్కార్ సం చలన నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా... ప్రస్తుతం పెట్రోల్ ధర ఏపీలో సుమారు రూ.110 ఉండగా.. డీజిల్ ధర దాదాపు రూ.98 ఉన్న పరిస్థితి. ఈ సమయంలో ఏపీ ప్రభు త్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇందులో భాగంగా... ఏపీలోని కూటమి ప్రభుత్వం సబ్సిడీపై పెట్రోల్, సిద్ధమైంది.

## కొండపోచమ్మ సాగర్ మృతుల కుటుంబాలకు 15 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి.. హరీశ్‌రావు డిమాండ్



**సిద్దిపేట :**సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువ కులు అకాల మరణం చెందడం తన మ నస్సును కలిచి వేసిందని తెలిపారు. మృ తుల కుటుంబాలకు తన ప్రగాఢ సాను భూతిని, సంతాపాన్ని తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు సూచించారు. పండుగ వేళ బిడ్డల్ని కోల్పోయి బాధలో ఉన్న కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అసలేం జరిగిందంటే..హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన ఏడుగురు యువకులు ఇవాళ ఉదయం కొండపోచమ్మ సాగర్ చూసే ందుకు వచ్చారు. అక్కడ చాలాసేపు సరదాగా గడుపుతూ వీడియోలు తీసుకున్నారు. ఈ క్రమ ంలో సెల్ఫీ దిగేందుకు ప్రయత్నిస్తుండగా వారంతా డ్యామ్‌లో పడి గల్లంతయ్యారు. వాళ్లందరూ డ్యామ్‌లో పడి గల్లంతయ్యారు. ఇది గమనించిన స్థానికులు వారిని రక్షించే ప్రయత్నాలు చేశారు. కానీ అప్పటికే ఐదుగురు యువకులు మరణించారు. మిగిలిన ఇద్దరిని సురక్షితంగా కాపాడగలిగారు.

## బాస్ పుట్టిన రోజు పార్టీకి ఏర్పాట్లు చేస్తూ.. బిల్డింగ్ నుంచి పడి మహిళ మృతి



**ముంబై:** పని చేస్తున్న కంపెనీ మేనేజర్ పుట్టిన రోజు పార్టీ ఏర్పాట్లలో ఒక మహిళ బిజీ అయ్యింది. అయితే ప్రమాదవశాత్తు బిల్డింగ్ 11వ అంతస్తు నుంచి కింది ఫ్లోర్‌లో ఆమె పడింది. తలకు తీవ్ర గాయం కావడంతో మం ణించింది. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. పోవై హిరానందని గార్డెన్స్‌లోని సుప్రీం బిజినెస్ పార్క్‌లో ఉన్న ఒక కంపెనీలో 27 ఏళ్ల జినాల్ వోరా పని చేస్తున్నది. జనవరి 9న ఆ సంస్థ మేనేజర్ బర్త్ డే పార్టీ కోసం సిబ్బంది ఏర్పాట్లు చేశారు.కాగా, ఆ రాత్రి 8 గంటల సమయంలో బాస్ బర్త్ డే ఎరెంజ్‌మెంట్స్ చేస్తున్న జినాల్ విరామం తీసుకున్నది. ఆ భవనం 11వ అంతస్తులోని ఎమర్జెన్సీ విండో వద్ద కాఫీ తాగుతుండగా ఆమె అదుపుతప్పింది. ఎమర్జెనీ విండో నుంచి పదో అంతస్తులో పడింది. తలకు తీవ్రగాయమైన ఆ మహిళను వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. బాంబే హైకోర్టులో న్యాయవాది అయిన ఆమె భర్త సిద్ధార్థ్‌కు ఈ సమాచారం ఇచ్చారు. ప్రమాదవశాత్తు జరిగిన ఈ సంఘటనపై ఎలాంటి అనుమానాలు లేవని, ఎవరూ ఫిర్యాదు చేయలేదని పోలీసులు వెల్లడించారు.

## తయారు చేస్తున్న రోటీలపై ఉమ్మిన వ్యక్తి.. తర్వాత ఏం జరిగిందంటే?



**లక్నో:** ఒక వ్యక్తి ఈటరీలో పని చేస్తున్నాడు. తయారు చేస్తున్న రోటీలపై అతడు ఉమ్మి వేస్తున్నాడు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియా బాద్‌లో ఈ సంఘటన జరిగింది. లోధి చౌక్ పోలీస్ అవుట్‌పోస్ట్ సమీపంలో ఒక ఈటరీ ఉంది. బిజ్నోర్ జిల్లాలోని నాయి బస్తీకి చెందిన 20 ఏళ్ల ఇర్ఫాన్ ఆ ఈటరీలో పని చేస్తున్నాడు. రోటీలు తయారు చేస్తున్న అతడు వాటిని కాల్చే ముందు ఉమ్మి వేస్తున్నాడు.
కాగా, ఈ విషయాన్ని గమనించిన కొందరు వ్యక్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు వెంటనే అక్కడకు చేరుకున్నారు. ఇర్ఫాన్‌ను అరెస్ట్ చేశారు. ఆహార భద్రత, ఔషధాల విభాగం అధికారులు ఆ ఈటరీ నుంచి నమూనాలు సేకరించారు. మరోవైపు ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## ఆపిల్ కీలక నిర్ణయం.. టిమ్‌కుక్ వేతనం భారీగా పెంపు



**అమెరికా :**గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ కీలక నిర్ణయం తీసుకున్నది. కంపెనీ సీఈఓ టిమ్ కుక్ వేతనం 18 శాతం పెంచాలని నిర్ణయించింది. కంపెనీ వార్షిక వాటాదారుల సమావేశానికి నెల రోజుల ముందుగా ఆపిల్ బోర్డు ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. దీని ప్రకారం 2023లో టిమ్ కుక్ వేతనం 63.2 మిలియన్ డాలర్ల (రూ.544 కోట్లు) నుంచి 2024లో 74.6 మిలియన్ డాలర్ల (రూ.643 కోట్లు)కు పెరిగిందని శుక్రవారం తన వార్షిక ప్రాక్సీ ఫైలింగ్‌లో ఆపిల్ వెల్లడించింది. టిమ్ కుక్ కనీస వేతనం మూడు మిలియన్ల డాలర్లు కాగా, స్టాక్ అవార్డుల ద్వారా 58.1 మిలియన్ డాలర్లు, అదనపు పరిహారం రూపేణా 13.5 మిలియన్ డాలర్లు.. చెల్లిస్తారు. గతేడాది నుంచి టిమ్ కుక్ వార్షిక వేతనం గణనీయంగా పెరిగింది. అంతే కాదు, 2025లో టిమ్ కుక్ వేతన ప్యాకేజీలో ఎటువంటి మార్పులు ఉండబోవని ఆపిల్ తేల్చేసింది. ఇక వచ్చేనెల 25న ఆపిల్ వార్షిక సర్వ సభ్య సమావేశం జరుగనున్నది.

## కాగ్నిజెంట్ రిటైర్మెంట్ వయస్సు మరో రెండేండ్లు పెంపు..!




**అమెరికా :**అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వర్తి స్తున్న ఐటీ సంస్థ కాగ్నిజెంట్ అనుబంధ కాగ్నిజెంట్ ఇండియా కీలక నిర్ణయం తీసుకున్నది. భారత్‌లోని తమ సంస్థలో పని చేసే ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 58 నుంచి 60 ఏండ్లకు పెంచుతున్నట్లు ఉద్యోగులకు పంపిన ఇంటర్నల్ సమాచారంలో తెలిపింది. భారత్‌లోని తమ అనుబంధ సంస్థలన్నింటికీ ఇది వర్తిస్తుందని పేర్కొంది. సంస్థలో పని చేస్తున్న నిపుణులు, ప్రతిభావంతులను కాపాడుక ోవడంతోపాటు మార్కెట్లో ఉన్న నైపుణ్యాన్ని ఆకర్షించడం కోసమే రిటైర్మెంట్ వయస్సు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.పలు ఐటీ సంస్థలు తమ సంస్థల్లో రిటైర్మెంట్ వయస్సు 58 ఏండ్లుగా ఖరారు చేశాయి. వేతనంలో మార్పు లేకుండా రీలొకేట్ అయ్యే ఉద్యోగులకూ దే పాలసీ వర్తిస్తుంది. రిటైర్మెంట్ విధానం ప్రకారం అన్ ఇన్వెస్టెడ్ ఆర్ఎస్‌యూ, పీఎస్ యూ స్టాక్ అవార్డులను రిటైర్మెంట్ అయిన వెంటనే జప్తు చేశారు. ఈపీఎఫ్ఓ నుంచి ప్రత్యేక పర్మిషన్ తీసుకుంటే తప్ప ఉద్యోగుల పెన్షన్ ఫండ్ 58 ఏండ్లకు ముగుస్తుంది. కాగ్నిజెంట్ ప్రకటించిన నూతన రిటైర్మెంట్ విధానం గతేడాది నవంబర్ నుంచి అమల్లోకి వస్తుంది.కంపెనీ నుంచి అట్రిక్షన్లను నివారించడానికి కాగ్నిజెంట్ సీఈఓ రవి కుమార్ పలు చర్యలు అమలు చేశారు. ఆయన సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఏప్రిల్‌లో వన్‌టైం ఒకసారి) అమలు చేశారు.

## గుజరాత్‌లో మరో చిన్నారికి హెచ్ఎంపీవీ పాజిటివ్.. ఆ రాష్ట్రంలో నాలుగుకు పెరిగిన కేసులు




**అహ్మదాబాద్:** గుజరాత్‌లో మరో చిన్నారికి హ్యూమన్ మెటాప్న్యూమో వైరస్ (హెచ్ఎంపీవీ) సోకింది. వైద్య పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆ రాష్ట్రంలో హెచ్ఎంపీవీ వైరస్ కేసుల సంఖ్య నాలుగుకు పెరిగింది. జనవరి 6న అహ్మదాబాద్‌కు చెందిన తొమ్మిది నెలల బాబుకు జలుబు, దగ్గుతోపాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైంది. దీంతో నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆ చిన్నారిని అడ్మిట్ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించగా హెచ్ఎంపీవీ వైరస్ సోకినట్లు శనివారం నిర్ధారణ అయ్యిందని అధికారులు తెలిపారు. ఆ చిన్నారి విదేశాల్లో ప్రయాణించలేదని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పేర్కొంది.కాగా, గుజరాత్‌లో వారం రోజుల్లో ఈ వైరస్ కేసుల సంఖ్య నాలుగుకు చేరిందని వైద్యాధికారులు తెలిపారు. జనవరి 10న సబర్కాంత జిల్లాకు చెందిన ఎనిమిదేళ్ల బాలుడికి హెచ్ఎమ్‌పీవీ సోకిందని తెలిపారు. రాష్ట్రంలో మూడవ కేసుగా అధికారులు పేర్కొన్నారు. జనవరి 9న అహ్మదాబాద్‌లో 80 ఏళ్ల వృద్ధుడికి ఈ వైరల్ ఇన్ఫెక్షన్ పాజిటివ్‌గా తేలింది. ఆస్తమాతో బాధపడుతున్న ఆ రోగి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.మరోవైపు జనవరి 6న గుజరాత్‌లో హెచ్ఎమ్‌పీవీ తొలి కేసు నమోదైంది. రాజస్థాన్‌కు చెందిన రెండు నెలల బాలుడు జ్వరం, ముక్కు దిబ్బడ, ముక్కు కారటం, దగ్గు వంటి లక్షణాలతో ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. చికిత్స తర్వాత ఆ బాలుడ్ని డిశ్చార్జ్ చేశారు.

## ఈఎంఏ పార్టనర్స్ ఇండియా ఐపీఓ 17న ప్రారంభం




**ముంబై :**ముంబై కేంద్రంగా పని చేస్తున్న ఈఎంఏ పార్టనర్స్ ఇండియా ఐపీఓ ఈ నెల 17న ప్రారంభం కానున్నది. సంస్థ రూ.76 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంగా ఐపీఓకు వెళు తోంది. ఐపీఐ ప్రైస్ బాండ్ విలువ రూ.117-124గా నిర్ణయించింది ఈఎంఏ పార్టనర్స్ ఇండియా. ఈ నెల 21న ఐపీఓ ముగియనున్నది. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఈ నెల 16న బిడ్లను ఆహ్వానిస్తున్నట్లు కంపెనీ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఐపీఓ ద్వారా రూ.76.01 కోట్ల నిధులు సేకరించాలన్నది కంపెనీ లక్ష్యం. ఐపీఓ ద్వారా బిడ్ దాఖలు చేసే ప్రతి ఇన్వెస్టర్ కనీసం వెయ్యి షేర్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది.తాజా షేర్ల జారీ ద్వారా 53.34 లక్షల షేర్లు జారీ చేసి రూ.66.14 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా మిగతా నిధులు కంపెనీ ప్రమోటర్లు కృష్ణన్ సుదర్శన్, సుబ్రమణ్యన్ కృష్ణ ప్రకాశ్‌లకు చెందిన 7.96 లక్షల షేర్లు విక్రయిస్తారు. ఈ మేరకు కంపెనీ ఈ నెల తొమ్మిదో తేదీన ఐపీఓకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ సెబీకి రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్‌హెచ్పీ) ఫైల్ చేసింది. కంపెనీ ప్రమోటర్ శేఖర్ గణపతి కూడా తన వాటాను విక్రయిస్తారు.ఐపీఓలో క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ (క్యూఐబీ)కు 50 శాతం. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15 శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 35 శాతం షేర్లు కేటాయిస్తారు. 2003 సెప్టెంబర్‌లో కృష్ణన్ సుదర్శన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, సుబ్రమణ్యం కృష్ణ ప్రకాశ్‌లు ప్రమోటర్లుగా ఎగ్జిక్యూటివ్ మేనేజ్‌మెంట్ అసోసియేట్స్ ఇండియా ఏర్పాటైంది. దాన్ని తర్వాత ఈఎంఏ పార్టనర్స్ ఇండియాగా మార్చేశారు. ఐపీఓ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఇండోరియెంట్ ఫైనాన్సియల్ సర్వీసెస్ వ్యవహరించనున్నది. ఐపీఓ రిజిస్ట్రార్‌గా బిగ్‌షేర్ సర్వీసెస్ పని చేస్తుంది.

## ఇండోనేషియాలో బద్ధలైన మరో అగ్నిపర్వతం



**ఇండోనేషియా:**ఇండోనేషియా మరో అగ్నిపర్వత ంబద్ధలైంది. శనివారం మధ్యాహ్నం తూర్పు ఇండోనేషి యాలో మౌంట్ ఇబూ అగ్నిపర్వతం బద్ధలు కావడంతో సెగలు కక్కుతూ లావా విరజి మ్మింది. ఈ లావాతో దట్టమైన పొగలు కమ్ము కున్నాయి. ఈ పొగలు అగ్నిపర్వతం పరిసరాల్లో చుట్టూ నాలుగు కిలోమీటర్ల పరిధిలో వ్యాపించాయి. ఉత్తర మలూకూ ప్రావిన్స్‌లోని హల్మెహరా ఐలాండ్‌లో ఈ అగ్నిపర్వతం ఉన్నది.అగ్నిపర్వతం బద్ధలైన ప్రదేశం నుంచి దాదాపు 2 కిలోమీటర్ల వరకు ఈ లావా విస్తరించిందని అధికారులు తెలిపారు. అగ్నిపర్వతంపై కింద ఎర్రటి లావా, ఆపైన నల్లటి దట్టమైన పొగలు వ్యాపించి ఉన్నాయని పేర్కొన్నారు. అగ్నిపర్వతానికి 5.5 కిలోమీటర్ల కంటే లోపల ఉన్న నివాసితులు, పర్యాటకులు ఆ ప్రదేశాలను ఖాళీ చేసి వెళ్లిపోవాలని అధికారులు హెచ్చరికలు జారీచేశారు.అగ్నిపర్వతం నుంచి వెల్లడైన బూడిద వర్షంలా కిందకు వచ్చే ప్రమాదం ఉందని, కాబట్టి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ముకానికి మాస్క్, కళ్లకు అద్దాలు ధరించాలని అధికారులు సూచించారు. మౌంట్ ఇబూ ఇండోనేషియాలో అత్యంత యాక్టివ్ అగ్నిపర్వతాల్లో ఒకటని చెప్పారు. గత ఏడాది ఆ అగ్నిపర్వతం ఏకంగా 2 వేల సార్లు బద్ధలైందని అన్నారు. 2022 లెక్కల ప్రకారం హల్మెహరా దీవిలో 7 లక్షల మంది ఉంటున్నారని తెలిపారు.

## బీసీల రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.. సీఎం రేవంత్‌కు పటోళ్ల శశిధర్ రెడ్డి లేఖ



**హైదరాబాద్ :**బీసీల రిజర్వేషన్లను 20 శాతం నుంచి42 శాతానికి పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పటోళ్ల శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. కులగణనలో బీసీల లెక్కలు తేలిన తర్వాత కూడా రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినట్లయితే పంచాయతీ సభ్యులుగా, సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలుగా, ఎంపీపీలుగా, శశిధర్ రెడ్డి అన్నారు.

# మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు.. పీసీసీ చీఫ్ కీలక అప్‌డేట్!

**హైదరాబాద్ :**తెలంగాణలో ఖాళీగా ఉన్న మంత్రి పదవులు భర్తీ ప్రక్రియకు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మంత్రివర్గ విస్తరణపై పెద్ద ఎత్తున ఊహాగానాలు చెలరేగుతున్నాయి.తెలంగాణలో ఖాళీగా ఉన్న మంత్రి పదవులు భర్తీ ప్రక్రియకు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మంత్రివర్గ విస్తరణపై పెద్ద ఎత్తున ఊహాగానాలు చెలరేగుతున్నాయి. మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి అనేకసార్లు ఢిల్లీ పర్యటనకు వెళ్లి హైకమాండ్‌ను కలిశారు.సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి మంత్రివర్గ విస్తరణపై పెద్ద ఎత్తున వార్తలు వస్తుంటాయి. అయితే మంత్రివర్గ విస్తరణకు సంబంధించి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తాజాగా కీలక ప్రకటన చేశారు. మంత్రివర్గ విస్తరణకు హైకమాండ్ అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. సంక్రాంతి పండుగ తర్వాత రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని




ఆయన వ్యాఖ్యానించారు. బలమైన నాయకుడు ఉన్న నియోజకవర్గాల్లో చేరికలను ప్రోత్సహించబోమని ఆయన స్పష్టం చేశారు.మంత్రివర్గ విస్తరణకు సంబంధించి స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్న మహేష్ కుమార్ గౌడ్.. పండగ వెళ్లిన వెంటనే కొత్త మంత్రుల చేరిక ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జి మారుస్తున్నారన్న వార్తలపై తనకు సమాచారం లేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నచోట్ల మాత్రం బలమైన నాయకులను పార్టీలో చేర్చుకుంటామని, అందుకు అనుగుణంగా చేరుకలను ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షలకు మద్దతు ఇస్తానని ఆయన ప్రకటించారు.సంక్రాంతి పండుగ తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని పిసిసి అధ్యక్షుడు ప్రకటించడంతో ఆశావాహుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. మంత్రివర్గ విస్తరణ జరిగితే అవకాశం దక్కుతుందని భావిస్తున్న నేతల సంఖ్య ఎక్కువగానే ఉంది. సుమారు 12 మంది వరకు నేతలు మంత్రివర్గ విస్తరణపై ఆశలు పెట్టుకుని ఉన్నారు. వీరంతా ఇప్పటికే తమ స్థాయిల్లో తీవ్ర ప్రయత్నాలను సాగిస్తున్నారు. తాజాగా పీసీసీ ప్రెసిడెంట్ విస్తరణకు సంబంధించిన అంశాలను బయటకు వెల్లడంతో వారంతా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# 'కత్తులు - నిప్పులు'.. చింతమనేని కోడిపందేల పై జనసేన మహిళా నేత ఫైర్!



**గోదావరి :** దెందులూరులో చింతమనేని ఫ్లెక్సీ పెట్టి మరీ కోడి పందేలు ఆడిస్తున్నారని.. ఈ కోడి పందేల వల్ల తన తమ్ముడు చనిపోయాడని చెబుతూ... జనసేన మహిళా నేత వెంకటలక్ష్మి వాపోయారు.సంక్రాంతి వచ్చిందంటే ఆంధ్రప్రదేశ్ లో.. ప్రధానంగా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో కోడి పందేల సందడి పీక్స్ లో ఉంటుందనే సంగతి తెలిసిందే! అయితే.. ఒకప్పుడు వినోదంగా మాత్రమే ఉండే ఈ కోడి పందాల వ్యవహారం తర్వాత కాలంలో హింసాత్మకంగా, ఆర్థిక నష్టాల్లో కుటుంబాలు చిన్నాభిన్నమైపోయే స్థాయికి మారిపోయాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.అయినప్పటికీ.. తమిళనాడులోని జెల్లకట్టుతో పోలిస్తూ కొంతమంది, ఇది సరదా అని ఇంకొంత మంది, గ్రామీణ క్రీడల్లో ఓ భాగం అన్నట్లుగా మరికొంతమంది వీటిని వెనకేసుకొస్తున్నారు.. ఏటా పరిధి పెంచుకుంటూ కొనసాగిస్తున్నారని అంటున్నారు. ఈ సమయంలో టీడీపీ ఎమ్మెల్యేపై జనసేన మహిళా నేత నిప్పులు చెరిగారు. కోడిపందేల బరులపై మండి పడ్డారు.వును... దెందులూరులో చింతమనేని ఫ్లెక్సీ పెట్టి మరీ కోడి పందేలు ఆడిస్తున్నారని.. ఈ కోడి పందేల వల్ల తన తమ్ముడు చనిపోయాడని చెబుతూ... జనసేన మహిళా నేత వెంకటలక్ష్మి వాపోయారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానంగా దెందులూరు ఎమ్మెల్యేపై ఆమె సంచలన ఆరోపణలు చేశారు.ఇందులో భాగంగా.. ఇదే పేకాట, కోడి పందేల వల్ల తమ తమ్ముడు ఏడెకరాల పొలం అమ్మేసుకుని, ఆ నష్టాన్ని భరించలేక చనిపోయాడని తెలిపారు. కోడిపందేలు అనేవి సాంప్రదాయంగా జరుగుతున్నాయని చెబుతూ.. ఆ ముసుగులో పేకాట, గుండాట, కత్తులు కట్టి కోడి పందేలు హింసాత్మకంగా జరుగుతున్నాయని అన్నారు.దెందులూరు ఎమ్మెల్యేకు తెలిసి జరుగుతున్నాయో లేదో తనకు తెలియదు కానీ.. క్రికెట్ టోర్నమెంట్స్ లీగ్ లాగా చింతమనేని ప్రభాకర్ పేరు మీద కోడి పందేల లీగ్ అని పోస్టర్ కూడా రిలీజ్ చేసి, సోషల్ మీడియాలో పోస్ట్ చేసి మరీ పబ్లిసిటీ చేస్తున్నారని.. తాము కూడా కూటమిలోనే ఉన్నామని.. ఇది ఎమ్మెల్యేకు తెలిసే జరుగుతుంటే వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.ఈ తరహా వ్యవహారలు కొంతమంది ఆనందం కోసం ఎంతో మంది జీవితాల్లో చీకటిని నింపుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన పోస్టర్స్ తో సహా కలెక్టర్, ఎస్పీలతో పాటు డీజీపీ, హోంమంత్రి, ముఖ్యమంత్రికి సైతం పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని ఆమె వెల్లడించారు. అయితే.. వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె వాపోయారు.

దీంతో.. ఈ వ్యవహారంపై హైకోర్టులో పిల్ వేయడం జరిగిందని.. 6వ తేదీన నెంబర్ వచ్చిందని, 7వ తేదీన జడ్జిమెంట్ కూడా వచ్చిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా.. గతంలో సుప్రీంకోర్టు ఏదైతే తీర్పు ఇచ్చిందో ఆ తీర్పును అధికారులు అమలు చేయాలని తెలిపారని.. పేకాట, కోడి పందేలు, గుండాట వంటి చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు చేయకూడదని తెలిపారని అన్నారు!అయితే... దెందులూరు నియోజకవర్గంలో మాత్రం అవి అమలవ్వకుండా.. ఈ తరహా కోడి పందేలు, పేకాట వంటివి జరిపే దిశగా అడుగులు వేస్తున్నారని.. దీన్ని తాము పూర్తిగా ఖండిస్తున్నామని జనసేన మహిళా నేత తెలిపారు. ఇది ప్రజల సమస్య అని.. ఈ కోడిపందేల లీగ్ లు ఆపాలని అన్నారు. ఓ ఎమ్మెల్యేగా ప్రజలకు చెప్పాల్సింది పోయి మీరే ఇలాంటివి చేస్తే గనుక అది ప్రజలకు శ్రేయస్కరం కాదని చింతమనేనికి ఆమె తెలియజేశారు.

# హెూటల్ రూంలో పెళ్లి చేసుకొని సూసైడ్ చేసుకున్న ప్రేమజంట

**హైదరాబాద్ :**తాజాగా మరో జంట హెూటల్ రూంలో పెళ్లి చేసుకొని అనంతరం ఆత్మహత్యకు పాల్పడ్డారు. తెలంగాణలో చోటు చేసుకున్న ఈ విషాదంలోకి వెళితే..ప్రేమించేందుకు ధైర్యం ఉన్నప్పుడు.. ఆ ప్రేమను నిలుపుకోవటం కోసం పోరాడాలి కదా? ఈ క్రమంలో ప్రేమను అంగీకరించని పెద్దల్ని ఒప్పించటం.. వారి మనసులు మారేలా వ్యవహరించటం అవసరం. అందుకు కొంత సమయం పట్టొచ్చు. అప్పటివరకు ఓపికగా.. ధైర్యంగా నిలబడాల్సి ఉంటుంది. ప్రేమించే సాహసం ఉన్న ఈ తరం.. అదే ప్రేమను గెలిపించుకోవటం కోసం ఓపికతో ప్రయత్నాలు చేసే విషయంలో మాత్రం ఫెయిల్ అవుతున్నారు.తెలిసి తెలియని ఆవేశాలతో.. భావోద్వేగాలతో ప్రాణాలు తీసుకుంటూ కన్నవారికి గుండె కోతను మిగులుస్తున్నారు. వారి జీవితానికి భారీ శిక్షను విధిస్తున్నారు. ప్రేమను గెలిపించుకోవటం కోసం పోరాడాలే కానీ ప్రాణాలు తీసుకోవటం పరిష్కారం కాదన్న విషయాన్ని ఇప్పటి యువత మర్చిపోతున్నారు. దీన్నో అలవాటుగా చేసుకోవటం ఆందోళన కలిగించే అంశం. ఈ మధ్యనే ఒక ప్రేమ జంట తమ ప్రేమకు పెద్దలు ఒప్పుకోరని.. కారులో ఉండి పెట్రోల్ పోసుకొని నిప్పు పెట్టుకొని ఆత్మహత్య చేసుకోగా.. తాజాగా మరో జంట



హెూటల్ రూంలో పెళ్లి చేసుకొని అనంతరం ఆత్మహత్యకు పాల్పడ్డారు. తెలంగాణలో చోటు చేసుకున్న ఈ విషాదంలోకి వెళితే..సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలానికి చెందిన 21 ఏళ్ల ఉదయ్ కుమార్ మిర్చి వ్యాపారం చేస్తుంటాడు. మూడు నెలల క్రితమే రోడ్డు ప్రమాదంలో అతడి తండ్రి చనిపోయారు. దీంతో తండ్రి వ్యాపారాన్ని అతను నిర్వహిస్తున్నాడు. తమ ఊరికే చెందిన 20 ఏళ్ల రోహితతో ప్రేమలో ఉన్నాడు. ఆమె డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. ఇద్దరిది ఒకే ఊరు కావటం.. కొంతకాలంగా ప్రేమించుకుంటున్న వారి ప్రేమకు పెద్దలు నో చెప్పారు. ఇటీవల గ్రామస్థుల సమక్షంలో సర్ది చెప్పి.. విడిగా ఉండాలని డిసైడ్ చేశారు.దీంతో మనస్తాపానికి గురైన ఈ ప్రేమ జంట.. ఊరికి 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న బుసారెడ్డిపల్లి శివారులోని రిసార్టుకు వెళ్లారు. అక్కడో రూం తీసుకున్నారు. తమ వెంట తెచ్చుకున్న పసుపు.. కుంకుమతోస్థానిక ఆచారం ప్రకారం బొట్టు పెట్టుకొని.. పెళ్లి చేసుకున్నారు. అనంతరం ఇద్దరు గదిలో ఒకే తాడుతో ఫ్యాన్ కు ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. శుక్రవారం వారు రూంను ఖాళీ చేయాల్సి ఉన్నప్పటికి.. ఖాళీ చేయకపోవటంతో రూం తలుపు కొట్టినా ఎలాంటి స్పందన లేదు.దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. సిబ్బందితో వచ్చిన ఎస్ఐ రాజేష్ నాయక్.. కిటికీలు బద్దలు కొట్టి చూడగా.. ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయిన విషయానని గుర్తించారు. గదిని బుక్ చేసిన సమయంలో ఇచ్చిన వివరాల ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఇదిలా ఉండగా.. గురువారం ఉదయం రోహిత తండ్రి తమ కుమార్తె కనిపించట్లేదని.. ఉదయ్ కుమార్ తల్లి సైతం పోలీసులకు తమ కొడుకు కనిపించటం లేదన్న ఫిర్యాదు ఇచ్చినట్లుగా గుర్తించారు. పిల్లల ప్రేమను అంగీకరించని వేళ.. పెను విషాదానికి దారి తీసిందని చెప్పాలి.

# ఆ మహిళా ఎస్పీ గురించి తెలిస్తే నోట మాట రాదంతే

**హైదరాబాద్ :**సినిమాల్లోనూ కనిపించని సిత్రమైన క్యారెక్టర్ ఈ మహిళా ఎస్పీది. సాధారణంగా ఎస్పీ స్థాయి అధికారుల్లో చాలామందిని వేలెత్తి చూపించే వీలు ఉండదుసినిమాల్లోనూ కనిపించని సిత్రమైన క్యారెక్టర్ ఈ మహిళా ఎస్పీది. సాధారణంగా ఎస్పీ స్థాయి అధికారుల్లో చాలామందిని వేలెత్తి చూపించే వీలు ఉండదు.సినిమాలకు భిన్నంగా రియల్ లైఫ్ లో వారి పని తీరు వేరుగా ఉంటుంది. అయితే.. ఈ రియల్ మహిళా ఎస్పీ గురించి తెలిసిన తర్వాత.. ఇలాంటి క్యారెక్టర్ సినిమాల్లో కూడా ఇప్పటివరకు చూసింది లేదే.. అనుకోకుండా ఉండలేరు. అలాంటి ముదురు ఎస్పీపై తెలంగాణ పోలీసు బిగ్ బాస్ చర్యలు తీసుకున్న వైనం



పోలీసు వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.నిఘా విభాగంలో పని చేసే ఈ మహిళా ఎస్పీ.. డీఎస్పీగా ఉన్నప్పటి నుంచి ఆమె పని తీరుపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తుతుంటాయి. ప్రస్తుతం ఒక కీలక జిల్లాలో పని చేస్తున్నఆమె తీరు పోలీసు శాఖ మీద గౌరవం తగ్గేలా ఉందన్న విమర్శలు వినిపిస్తూ ఉంటాయి. ఏడేళ్ల క్రితం సదరు జిల్లాలో డీఎస్పీగా చేరి.. ప్రస్తుతం ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న ఆమెపై ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.తన సిబ్బందితో మాత్రమే కాదు కిందిస్థాయి అధికారుల వద్ద అప్పులు తీసుకోవటం.. చేబదులు పేరుతో తీసుకునే డబ్బులకు సంబంధించి తిరిగి ఇచ్చే అలవాటు ఆమెకు తక్కువ. అంతేకాదు.. డబ్బులు ఇచ్చిన వారు తిరిగి తమకు ఇవ్వమని అడిగితే వారికి ఉల్టాగా బెదిరింపులకు దిగే తీరుపై ఆమెకు చాలానే ఘనకీర్తి ఉందని చెబుతారు.అంతేకాదు.. తన ఇంట్లో జరిగే వేడుకలకు వచ్చే వారికి ఏమేం గిఫ్టులు తీసుకురావాలో కూడా ఆమే చెప్పేస్తుందని.. అలాంటి హిస్టరీ ఉన్న సదరు అధికారిణిపై తెలంగాణ డీజీపీ చర్యల కత్తి దూశారు. ఆమె నిర్వర్తిస్తున్న పదవి నుంచి తప్పిస్తూ.. హెడ్డాఫీసుకు అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన వైనం పోలీసు వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఒక మహిళా ఎస్పీ స్థాయి అధికారిపై ఈ తరహా ఆరోపణలు రావటం చాలా చాలా అరుదుగా పేర్కొంటున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# క్రాంతి ఫౌండేషన్ హై స్కూల్ లో సంక్రాంతి పండుగ సంబరాలు

**మహిళలు ఆనందంగా జరుపుకునే పండుగ**

**ప్రిన్సిపల్ రాపోలు శ్రీనివాసరావు**



**కోదాడ :జనవరి 11:**కోదాడ పట్టణంలోని క్రాంతి ఫౌండేషన్ హై స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాపోలు శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది రంగురంగుల తో ముగ్గుల పండుగగా, సిరివెన్నెలను కురిపించే రంగురంగుల ముగ్గులను ఇంటిముందర వేస్తూ, మహిళలందరూ ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగని మన సంస్కృతి - సంప్రదాయాలకు ప్రతీక ఈ పండుగలని, అందరు కలిసిమెలిసి జరుపుకునేవే పండుగలు అని, విద్యార్థులకు మన భాం˘తదేశ సంస్కృతి నేటి తరానికి ఈ పండగల ద్వారానే తెలుపుతామని, పాఠశాల అనేది ఒక చిన్న సమాజం అని, విద్యార్థులకు పండుగలు వాటి ప్రత్యేకతలు ఇలా భాగస్వామ్యులను చేస్తూ నిర్వ హిస్తే వాటి ప్రాముఖ్యతను విద్యార్థులు తెలుసుకుంటారు అని వారు తెలిపారు. ఈ కార్య్రక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని - ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం



**గుర్రంపోడు : జనవరి 11** :గుర్రంపోడ్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6వతరగతి ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ జి.రాగిణి శుక్రవారం తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7,8,9,10 వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు మీ సేవ కేంద్రాలు లేదా ఆన్లైన్ సెంటర్లలో ఫిబ్రవరి 28 వరకుధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్లూస్, పీహెచ్చీ విద్యార్థులు రూ.125.జనరల్ విద్యార్థులు రూ.200 ఆన్లైన్లో చెల్లించి ధరఖాస్తు చేసుకోవాలని అన్నారుఎప్రిల్ 13న పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు ఈస్గాం ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో

**150లీటర్ల బెల్లం పానకం ధ్వంసం, ఐదు లీటర్ల గుడుంబా స్వాధీనం**



**కాగజ్ నగర్ :జనవరి 11, :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కాగజ్‌నగర్ మండలం ఈస్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని నజురుల్ నగర్ విలేజ్ నెంబర్ 5 గ్రామ శివారులో గుడుంబా తయారు చేస్తున్నారన్న ముందస్తు సమాచారం మేరకు, ఉదయం గుడుంబా స్థావరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో తుంగమడుగు గ్రామానికి చెందిన మహేష్(30) తండ్రి సుధాకర్, కులం: యాదవ, వృత్తి కూలీ, అను వ్యక్తి విలేజ్ నెంబర్ 5 గ్రామానికి శివారులో గుడుంబా తయారు చేస్తూ పట్టుబడ్డాడు. ఈ దాడిలో 150 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామన్నారు. అలాగే 5 లీటర్ల గుడుంబాను స్వాధీన పరుచుకుని అతనిపై తెలంగాణ ప్రొహిబిషన్ ఆక్ట్ సి.ఆర్ నెంబర్ 07/24యు /ఎస్ 7(ఎ )ర్ /డబ్లు 8(ఈ ) ప్రకారం కేసు చేసినట్లు ఎస్ఐ మహేందర్ వెల్లడించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గుడుంబా తయారుచేసిన విక్రయించిన అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్సై మహేందర్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ విద్యుత్ సమస్యకు స్వస్తి

**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**



**గార్ల :జనవరి 11, :** గార్ల మండలం చిన్న బంజర గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గృహాలకు వినియోగించే సింగిల్ ఫేస్ విద్యుత్ లోవోల్టేజ్ సమస్య వల్ల అనేక ఇబ్బందులకు గురిఅయి విద్యుత్ మోటర్లు,ఫ్యాన్లు, రిఫ్రిజిరేటర్లు ,టీవీలు షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన పరిస్థితి ఉండేది. లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కై మండల విద్యుత్ శాఖ ఏఈ మహేంద్ర బాబు కి ఫిర్యాదు చేయగా పై అధికారులకు సంప్రదించి 25 కేవీ ట్రాన్స్ఫార్మర్ను మంజూరు చేయించి, మరమ్మతు చేయించారు. విద్యుత్ సమస్యలు రాకుండా ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించి మరమత్తు చేయించినందుకు విద్యుత్ శాఖ అధికారులకు చిన్న బంజారా గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ, హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్టిఐ నిఘా నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన గోదావరిఖని ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సంతోష్




**గోదావరిఖని : జనవరి 11, :** క్యాలెండర్ ని ఆవిష్కరి ంచిన గోదావరిఖని సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సంతోష్. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంత ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ప్రపంచ నలు మూలల నుండి వచ్చే సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వర్తు లుగా ఉంటూ, ప్రజలకు సరైన సమాచారాన్ని అందించే మాధ్యమాలే పత్రికలు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల సమాచార హక్కు రక్షణ చట్టం -2005 కార్యకర్తలు, మండల అధ్యక్షులు కుక్కట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి కు నివాళులర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు: జనవరి 11 :** గుర్రంపోడు మండలా కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు వద్ధిరెడ్డి లక్ష్మారెడ్డి,అనారోగ్య కారణాలతో ఈనెల 8వ తేదీన మృతి చెందగా బుధవారం వద్ధి రెడ్డి లక్ష్మారెడ్డి, జ్ఞాపకార్థం మండల కేంద్రంలో వారి కుమారులు సీనియర్ రిపోర్టర్ (ఈనాడు) వద్ధిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వద్దిరెడ్డి మధు వద్ధిరెడ్డి, వద్ది రెడ్డి నర్సిరెడ్డి, సంయుక్తంగా నిర్వహించిన సంతాప సభలో పాల్గొన్న గుర్రంపోడు మండలం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, రాజేష్ కునూరు సైదిరెడ్డి, మేకల నాగిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్‌లో మరో చిన్నారికి హెచ్ఎంపీవీ పాజిటివ్.. ఆ రాష్ట్రంలో నాలుగుకు పెరిగిన కేసులు




**అహ్మదాబాద్:** గుజరాత్‌లో మరో చిన్నారికి హ్యూమన్ మెటాప్న్యూమో వైరస్ (హెచ్ఎంపీవీ) సోకింది. వైద్య పరీక్షలో పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆ రాష్ట్రంలో హెచ్ఎంపీవీ వైరస్ కేసుల సంఖ్య నాలుగుకు పెరిగింది. జనవరి 6న అహ్మదాబాద్‌కు చెందిన తొమ్మిది నెలల బాబుకు జలుబు, దగ్గుతోపాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైంది. దీంతో నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆ చిన్నారిని అడ్మిట్ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించగా హెచ్ఎంపీవీ వైరస్ సోకినట్లు శనివారం నిర్ధారణ అయ్యిందని అధికారులు తెలిపారు. ఆ చిన్నారి విదేశాల్లో ప్రయాణించలేదని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పేర్కొంది.కాగా, గుజరాత్‌లో వారం రోజుల్లో ఈ వైరస్ కేసుల సంఖ్య నాలుగుకు చేరిందని వైద్యాధికారులు తెలిపారు.

# మెగ్నీషియం అధికంగా లభించే ఆహారాలు ఇవే..? వీటిని తింటే ఏం జరుగుతుందంటే..?



**హైదరాబాద్ :** మనం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల పోషకాలు ఉండే ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. మన శరీరానికి అనేక విటమిన్లు, మినరల్స్ అవసరం అవుతాయి. వీటితో మనం ఆరోగ్యంగా ఉంటాం. అలాగే శక్తి కూడా లభిస్తుంది. ఇక మన శరీరానికి కావల్సిన మినరల్స్‌లో మెగ్నిషియం కూడా ఒకటి. ఇది మన శరీరంలో ముఖ్యపాత్రను పోషిస్తుంది. కండరాల పనితీరుకు, ఎముకలు ఆరోగ్యంగా ఉండేందుకు మెగ్నిషియం అవసరం అవుతుంది. అయితే మెగ్నిషియం కావాలంటే అందుకు గాను ట్యాబ్లెట్లను వాడాల్సిన పనిలేదు. ఖరీదైన చికిత్స తీసుకోవాల్సిన పనిలేదు. పలు పదార్థాల్లోనే మనకు సహజసిద్ధంగా మెగ్నిషియం లభిస్తుంది. ఈ క్రమంలోనే మెగ్నిషియం మనకు ఏయే ఆహారాల్లో లభిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.బాదంపప్పు, గుమ్మడికాయ విత్తనాలు.బాదంపప్పులో మెగ్నిషియం సమృద్ధిగా ఉంటుంది. 100 గ్రాముల బాదంపప్పును తింటే సుమారుగా 270 మిల్లీగ్రాముల మెగ్నిషియం లభిస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఎముకలు దృఢంగా మారుతాయి. కండరాల పనితీరు మెరుగు పడుతుంది. కనుక బాదంపప్పును రోజూ తింటే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు. అలాగే గుమ్మడికాయ విత్తనాలను తినడం వల్ల కూడా మెగ్నిషియం పొందవచ్చు. 100 గ్రాముల గుమ్మడికాయ విత్తనాలను తింటే సుమారుగా 168 మిల్లీగ్రాముల మెగ్నిషియం లభిస్తుంది. గుమ్మడికాయ విత్తనాలను తినడం వల్ల నాడుల పనితీరు మెరుగు పడుతుంది. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా, ఆరోగ్యంగా ఉంటుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గి మనస్సు ప్రశాంతంగా మారుతుంది. నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. కనుక ఈ విత్తనాలను కూడా రోజూ తినాలి.బ్లాక్ బీన్స్.బ్లాక్ బీన్స్‌లోనూ మెగ్నిషియం సమృద్ధిగానే ఉంటుంది. 100 గ్రాముల బ్లాక్ బీన్స్‌ను తింటే సుమారుగా 70 మిల్లీగ్రాముల మేర మెగ్నిషియం లభిస్తుంది. వీటిలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. బ్లాక్ బీన్స్ ను తింటే శరీరం అంతటికీ రోజంతా శక్తి లభిస్తుంది. చురుగ్గా ఉంటారు, ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట అనేవి ఉండవు. బ్లాక్ బీన్స్‌లో ఇతర పోషకాలు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన శరీరానికి పోషణను అందిస్తాయి. అలాగే తోఫును ఆహారంలో భాగం చేసుకున్నా కూడా మెగ్నిషియంను పొందవచ్చు. 100 గ్రాముల తోఫును తింటే 30 మిల్లీగ్రాముల మేర మెగ్నిషియం లభిస్తుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది. గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. రోజూ తోఫును కూడా ఆహారంలో భాగం చేసుకుంటే మంచిది.అవకాడోలు, డార్క్ చాక్లెట్లు..అవకాడోల్లో కూడా మెగ్నిషియం సమృద్ధిగానే ఉంటుంది. అవకాడోలను తింటే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. కండరాల పనితీరు మెరుగు పడుతుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అవకాడోలను తినడం వల్ల శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండవచ్చు. అదేవిధంగా మెగ్నిషియం కోసం డార్క్ చాక్లెట్లను కూడా తినవచ్చు. 100 గ్రాముల డార్క్ చాక్లెట్ల ద్వారా సుమారుగా 228 మిల్లీగ్రాముల మేర మెగ్నిషియం లభిస్తుంది. ఇది మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. మూడ్‌ను మారుస్తుంది. డార్క్ చాక్లెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మానసికంగా మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక డార్క్ చాక్లెట్లను కూడా తరచూ తింటుండాలి. ఇలా పలు రకాల ఆహారాలను తరచూ తింటుండడం వల్ల శరీరానికి మెగ్నిషియం సమృద్ధిగా లభిస్తుంది. దీంతో ఎముకలు, కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి.

# మన చుట్టూ పరిసరాల్లో పెరిగే ఈ మొక్క.. కనబడితే వెంటనే ఇంటికి తెచ్చుకోండి..



**హైదరాబాద్ :**దవనం మొక్క గురించి అందరికీ తెలిసిందే. దీన్ని చాలా మంది తమ ఇంటి పెరట్లో పెంచుతారు. ఈ మొక్క ఆకులను పువ్వుల దండల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. దవనం ఆకులు అద్భుతమైన సువాసనను అందిస్తాయి. అందుకనే ఈ మొక్క ఆకులను పూల దండల్లో వాడుతుంటారు. అయితే దవనం మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ ఆకులను ఆయుర్వేద, యునాని వైద్య విధానంలో పలు ఔషధాలను తయారు చేసేందుకు ఉపయోగిస్తారు. ఇక దవనం ఆకుల నుంచి ప్రత్యేకంగా నూనెను తయారు చేస్తారు. ఇది అద్భుతమైన సువాసనను అందిస్తుంది. ఈ నూనె వాడితో మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దవనం నూనె వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..దవనం మొక్క అనేక ఔషధగుణాలను కలిగి ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా కూడా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం, యునాని వైద్యంలోనూ దవనం మొక్కకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ మొక్క ఆకుల నుంచి తీసి నూనె అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దవనం నూనెను సవాసన కోసం ఉపయోగిస్తారు. ఈ నూనెను వాసన పీలుస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట ఈ మొక్క ఆకుల వాసన లేదా నూనె వాసనను పీలిస్తే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. నిద్ర సమస్యలను తగ్గించడంలో దవనం నూనె లేదా ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి.చర్మ సమస్యలకు..శరీరంపై వచ్చే దురదలు, దద్దుర్లను తగ్గించడంలోనూ దవనం నూనె అద్భుతంగా పనిచేస్తుంది. సమస్య చోట ఈ నూనెను రాస్తుంటే ఫలితం ఉంటుంది. దీంతో ఎలాంటి చర్మ సమస్యను అయినా సరే తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా శరీరంపై వచ్చే దద్దుర్లు, పుండ్లు తగ్గిపోతాయి. గాయాలు కూడా త్వరగా మానిపోతాయి. మహిళలు ప్రసవం అనంతరం తమ పొట్టపై వచ్చే స్ట్రెచ్ మార్క్‌లను తగ్గించుకునేందుకు కూడా దవనం నూనె పనిచేస్తుంది. దీన్ని పొట్ట భాగంపై రోజూ మర్దనా చేస్తుంటే ఎలాంటి స్ట్రెచ్ మార్క్స్ అయినా సరే తగ్గిపోతాయి. మహిళలు ఈ నూనెను తరచూ వాడుతుంటే నెలసరి సరిగ్గా వస్తుంది. హార్మోన్ల సమస్యలు ఉండవు. అలాగే తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కావాలంటే కూడా ఈ నూనెను పొట్టపై మర్దనా చేయవచ్చు.నొప్పులు, వాపులను తగ్గిస్తుంది..రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గించేందుకు కూడా దవనం నూనె పనిచేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారికి ఇచ్చే మందుల్లో ఈ నూనెను కలిపి వాడుతారు. దీంతో డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. దనం నూనె వల్ల కండరాల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ నూనెతో శరీరాన్ని మర్దనా చేయడం వల్ల అలసట, నీరసం తగ్గి ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. వేడి నీటిలో కాస్త దవనం నూనె చుక్కలను వేసి ఆవిరి పడితే ఊపిరితిత్తుల్లో ఉండే కఫం మొత్తం పోతుంది. దీంతో దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాస సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

# తొక్కిసలాట బాధితులకు చెక్కులు అందించిన టీటీడీ చైర్మన్

**తిరుపతి :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా సర్వదర్శనం టోకె న్ల జారీలో ఈ నెల 8న జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయ పడ్డ బాధితులకు స్విమ్స్ డైరెక్టర్ చాంబర్‌లో ఏడుగురు బాధి తులకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పరిహారం అందజేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బాధితులకు పరిహారం అంద జేస్తున్నామన్నారు. తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడ్డ అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఎస్ తిమ్మక్కకు, విశాఖపట్నం జిల్లా గోపాలపట్నంకు చెందిన పీ ఈశ్వరమ్మకు రూ.5లక్షల చొప్పున పరిహారాన్ని అందించారు. అలాగే, అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం నరసాపురం గ్రామానికి చెందిన కే నరసమ్మ, పీ రఘు, కే గణేశ్, పీ వెంకటేశ్, చిన్న అప్పయ్యకు రూ.2లక్షల చొప్పున పరిహారం చెక్కులను అందించారు.అనం తరం చైర్మన్ మాట్లాడుతూ ఆరుగురు కుటుంబాలకు పరిహారం చెల్లించేందుకు టీటీడీ పాలకమండలిలోని బోర్డు సభ్యులతో రెండు కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. మృతుల కుటుంబాలను పరా మర్శిం చేందుకు నియమించిన రెండు కమిటీలకు సంబంధించి రవాణా తదితర ఖర్చులను టీటీడీ చైర్మన్ సొంత నిధుల నుంచి చెల్లించనున్నారు. రేపటి నుంచి బృందాలు మృతుల కుటుంబాలకు రూ.25లక్షల స్థానిక అందజేస్తాయి.



# నిషేధిత చైనా మాంజా ను అమ్మిన వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు



## పెంచికల్ పేట్ ఎస్సై,కొమురయ్య

**పెంచికల్ పేట్ :జనవరి 11** :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండలకేంద్ర పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని పెంచికల్పేట్ ఎస్ఐ కొమురయ్య హెచ్చరించారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచిఉందని ఆయన అన్నారు.చైనా మాంజాతో నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు.ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే మాకు సమాచారం అందించాలని తెలిపారు.

# కన్నూరు సైకిల్ క్లబ్ కేరళ ఆన్ లైన్ నిర్వహించిన సైక్లింగ్ పోటీలో హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ కి మెడల్



**కాజీపేట: జనవరి11,** వరంగల్ కమిషనరేట్ పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జి జయరాజు కన్నూరు సైక్లింగ్ క్లబ్ కేరళ వారు నిర్వహించిన ఆన్ లైన్ సైక్లింగ్ పోటీల్లో 30 రోజుల్లో వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసినదుకు మెడల్ మరియు సర్టిఫికెట్ ని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కాజీపేట తిరుమల్ రావు చేతుల మీదుగా అందుకోడం జరిగిందని తెలిపారు.

# ఢిల్లీలో జరిగే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ కు అరుదైన అవకాశం



**గరిడేపల్లి: జనవరి 11,** :దేశ రాజధాని ఢిల్లీ లో జనవరి 26 నాడు జరగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకులకు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన అమరవరపు పెద్ద బజార్ విమల దంపతుల కుమారుడు డప్పు కళాకారుడు జానపద సామ్రాట్ అవార్డు గ్రహీత అమరవరపు సతీష్ కు 2వ సారి అరుదైన అవకాశం దక్కింది. 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకులో తెలంగాణ మట్టి కళారూపం అయినా డప్పు దరువును దేశ రాజధాని ఢిల్లీ రాష్ట్రపతి భవన్ కర్తవ్య పత్ లో మన ఆదినాదం డప్పు దరువులు వినపించబోతున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకకు 2వ అవకాశం కల్పించడం పట్ల ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్ గారికి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ గారికి, భారత సంగీత నాటక అకాడమీకీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గా రికి కృతజ్ఞతలు తెలిపారు. అమరవరపు సతీష్ కు రెండుసార్లు అవకాశం రావడంతో మన మం దరం గర్వించాలి. అంతరించిపోతున్న డప్పు దరువుకు ప్రాణం పోస్తున్నా డప్పు సతీష్ నీ అభినందిద్దాం.

# తెలంగాణ వడ్డెర సంఘము వర్కింగ్ ప్రెసిడెంట్ గా బొంత మురళి



**నర్సంపేట: జనవరి 11,** నర్సంపేట పట్టణం తెలంగాణ వడ్డెర సంఘము వర్కింగ్ ప్రెసిడెంట్ గా బొంత మురళి ఎన్నిక అయ్యారు.హైదరాబాద్ లోని గల రవీంద్ర భారతిలో స్వతంత్ర సమరయోధుడు ఒడ్డే ఓబన్న జయంతి ప్రభుత్వ అధికారిగా చేయనైనది.అందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు సమ్మయ్య ఆదేశాల మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ గా మురళిని ఎన్నుకొన్నారు. ఎన్నిక అయిన మురళిని రాష్ట్ర ఎమ్ బిసి కార్పొరేషన్ చైర్మన్ జరిపాటి జైపాల్ చేతుల సన్మానించారు.అలాగే ఒడ్డెర ఓబన్న అవార్డ్ అందు కున్నారు.ముఖ్య అతిథులుగా టీపీసీసీ అద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీ కమిషన్ చైర్మన్ హనుమంతరావు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ఆర్టీసీ బస్సులో మందుబాబు రచ్చ



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, జనవరి 11,** వి జయనగరం పట్నం నుండి సాలూరు వైపు వెళుతున్న బస్సులో విద్యార్థుల ు,విద్యార్థి నులు,మహిళలు ప్రయాణం చేస్తున్నారు... ఒక మందుబాబు హడావిడి చేశాడు బస్సులో మూత్రం పోశాడు. కండక్టర్ పై దుర్భాషలాడడు. జర్నలిస్టు సంతోష్ పాణిగ్రహి అదే బస్సులో ప్రయాణం చేస్తున్నాడు ఆయన చొరవ తో బొండపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఆపి పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు.

# అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ప్లీనరీ సమావేశాలు



**జహీరాబాద్ : జనవరి 11,** అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థిని సంఖ్య,విద్యార్థుల తరఫున పోరాడుతుందని అన్ని జిల్లాలో బలోపితం కావడానికి ప్లీనరీ సమావే శా లు హనుమకొండ లో జనవరి 22,23 న ఏ ర్పాటు చేయడం జరుగుతుందని , ఈ సమావేశానికి సంబందించిన కరపత్రాలను విడుదల చేశారు.

# ఘనంగా ఆదివాసుల ఆత్మబంధువు ప్రొ.హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ దంపతుల 38వ వర్ధంతి వేడుకలు

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జనవరి 11** కొమురం భీం జిల్లా బెజ్జుర్ మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ పెట్టి ఎలిజిబెత్ దంపతుల 38వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా వారి చిత్ర పాటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆదివాసీ ఉపాధ్యాయ సంఘం నాయకులు తలండి రాములు గారుమాట్లాడుతూ 1909 జూన్ 22న జన్మించిన డార్ఫ్ 1930 సంవత్సరంలో లండన్ విశ్వవిద్యాలయంలో మానవ శాస్త్రంలో డాక్టరేటును పొందారు. పలుదేశాల్లో పర్యటించి ఆదివాసి గిరిజనుల జీవన విధానం, స్థితిగతులపై అధ్యయనం చేశారు.అడవులు.. కొండలు.. గుట్టల.. మధ్య విసిరేసినట్లు ఉండే గిరిజన గూడాల్లోని ఆదివాసుల జీవన స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు వచ్చిన ప్రొ. క్రిస్టఫర్ వాన్ ఫ్యూరర్ హైమన్ డార్ఫ్ వారి ఉన్నతి కోసం కృషి చేసి వారికి ఆత్మబంధువయ్యారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపారు. తమ భాష మాట్లాడే వ్యక్తి కాదు, తమ ప్రాంత వాసి కాదు, దగ్గరికి తీయడానికి జంకుతున్న సమయంలో మార్లవాయి గ్రామానికి చెందిన లచ్చుపటేల్ ఆశ్రయం కల్పించారు. అయినా దీంతో హైమన్ డార్ఫ్ తన భార్య బెట్టి ఎలిజబెత్ తో కలిసి మూరుమూల గిరిజన గ్రామమైన







ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జైనూరు మండలం మార్లవాయి గ్రామంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని పరిశోధనలు కొనసాగించాడు.అధ్యయనంలో భాగంగా ఎన్నో ప్రాంతాలు తిరిగినా, ఎన్నో జాతులను కలిసిన మార్లావాయి గ్రామంపై ఏర్పాడిన ఇష్టంతో ఇక్కడె శాశ్వతంగా ఉండిపోయారు. ఇక్కడి గిరిజనుల స్థితిగతులను చూసి చలించినపోయిన హైమన్ డార్ఫ్ ఆదివాసుల కష్టాలను తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వారి ఇబ్బందులను దూరం చేయడంతో ఆదివాసులకు ఆరాధ్యుడయ్యారు. గిరిజనుల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారు. 1909 జూన్ 22న జన్మించిన డార్ఫ్ 1930 సంవత్సరంలో లండన్ విశ్వవిద్యాలయంలో మానవ శాస్త్రంలో డాక్టరేటును పొందారు. పలుదేశాల్లో పర్యటించి ఆదివాసి గిరిజనుల జీవన విధానం, స్థితిగతులపై అధ్యయనం చేశారు...ఈ కార్యక్రమంలో సిడం సకారం ఆదివాసి మండల గౌరవ అధ్యక్షులు, ఆత్రం బక్కయ్య కొలవార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు చింతపుడి రాజారాం, మానేపల్లి మల్లేష్ కొలవార్ సంఘం మండల ఉపాధ్యక్షులు, సిడం రమేష్, పేదమ్ నరేష్, పోల్క వెంకటేష్, మేడి సతీష్ కొలవార్ జిల్లా యూత్ అధ్యక్షులు, గావిడే నీలయ్య, మడే మదనయ్య, చింతపూడి గణపతి తదితర ఆదివాసి నాయకులు పాల్గొన్నారు...

# ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీ

**వరంగల్: జనవరి 11,**వరంగల్ జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది. మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ, నర్సింగ్ హోంల పేరిట వెలిసిన ఆస్పత్రుల్లో కొంతమంది అర్హత లేకున్నా వైద్యులుగా చెలామణి అవుతున్నారు. అంతేకాకుండా మరికొంతమంది సంబంధం లేని వ్యాధులకు చికిత్స చేస్తున్నట్లు విమర్శలు లేకపోలేదు.. ప్రథమ చికిత్సలు మొదలు,శస్త్ర చికిత్సల వరకు రోగులను నిలువు దోపిడీ చేస్తున్నారు. నిబంధనల మేరకు డాక్టర్ లుగా పేర్లు కూడా పెట్టుకోకూడదు అని తెలిసినప్పటికీ,ఏకంగా కొందరు ఆర్ఎంపీ, పీఎంపీ బీహెచ్ఎంఎస్, బీఎంఎస్ సంపాదించి నర్సింగ్ హోంలు,సంతాన సాఫల్య కేంద్రాలు ఏర్పాటు చేస్తూ, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. పలు ఆసుపత్రుల్లో తాజాగా వైద్య విద్య పూర్తి చేసిన వారితో విజిటింగ్ పేరిట ఆసుపత్రులకు రప్పిస్తూ రోగులను మభ్యపెడుతున్నారు.




కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రి నిర్వాహకులే మెడికల్ దుకాణాలు నెలకొల్పి రోగులకు అవసరానికి మించి మందులు రాసిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు.డాక్టర్లు వారి బంధువులు,బినామీల పేర్లపై మెడికల్ దుకాణాలు నడిపిస్తున్నారు..వరంగల్ జిల్లాలో ఉన్న కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా అధికారులకు ఫిర్యాదులు కూడా వస్తున్నట్లు సమాచారం.పర్యవేక్షణ ఎదిజిల్లాలోని ప్రవేటు ఆసుపత్రులపై సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవ డింది. జిల్లా కేంద్రంతో పాటు, మండల కేంద్రాల్లో ప్రైవేటు ఆసుపత్రులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. రోగులకు కనీస వసతులు, పరికరాలు సంబంధిత వైద్య నిపుణులు, సిబ్బంది లేకున్నా ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు. ఎంతమంది వైద్యులు సిబ్బంది ఉన్నారనే విషయమై జిల్లా అధికారులకే సమాచారం లేదని విమర్శలు ఉన్నాయి. అసలే అర్హత లేని వైద్యులు ఆ పై సిబ్బందికి సైతం అవగాహన లేక కొంతమంది రోగులు ప్రాణాల మీదకు తెస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.

# పండగకి ఊరెళ్తున్నారా అయితే జాగ్రత్త

**నర్సంపేట పట్టణ మరియు గ్రామ ప్రజలకు నర్సంపేట పోలీసు వారి సూచన**



**నర్సంపేట: జనవరి 11,** మీ ఇంటి భద్రత గుర్తించి ఈ కింది. సూచనలు పాటించండి. ఊరుకు వెళ్లే ముందు పేపర్ పాల ప్యాకెట్ వాళ్ళని మీరు వచ్చేవరకు రావద్దని చెప్పండి. ఇంట్లో విలువైన వస్తువులు పెట్టకు ండా లాకర్లలో పెట్టండి మీ సిసి కెమెరాలు పనిచేస్తున్నయో లేవో చెక్ చేసుకోండి. ఇంటి ఆవరణలో/హాల్లో లైట్ వెలిగేలా చూడండి. ఇంటి ముందు ప్రతిరోజూ ఆశుభ్రం చేయమనిపనివాళ్ళకు చెప్పండి.స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయండి.

# మండలంలో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు



**స్కూల్, పాపయ్యపేట గుడ్ షెఫర్డ్ హైస్కూల్లో ముగ్గుల పోటీలు**

**చెన్నారావుపేట: 11 జనవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలో సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. కోనాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాపయ్యపేట గుడ్ షెఫర్డ్ హైస్కూల్లో సంక్రాంతి సెలవులు ఉన్న నేపథ్యంలో ముందస్తుగా విద్యార్థులకు పాఠశాలల్లో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.శనివారం చెన్నారావుపేట సిద్ధార్థ హై హైస్కూల్లో చెన్నారావుపేట మండల మహిళలకు ముగ్గుల పోటీలు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించి విజేతలుగా నిలిచిన మహిళలు మొదటి బహుమతి ఎం.సింధు రూ3016, ద్వితీయ బహుమతి గుండె లావణ్య రూ2016, తృతీయ బహుమతి యాట శ్రావణి రూ1016, కన్సోలేషన్ బహుమతులు పులి మయూరి, నిమ్మ మౌనిక, సిహెచ్ రచనలకు రూ516 విజయ కంది గోపాల్ రెడ్డి అందించారు.అనంతరం భోగి మంటను నిర్వహించి మండల ప్రజలకు, విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రవీందర్, ఉపాధ్యాయులు జయప్రకాష్, శ్రీదేవి, రమేష్, శ్రీనివాస్, నాగమణి, అశోక్, జావేద్, పాఠశాల చైర్మన్ రమ, సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ విజయ కంది గోపాల్ రెడ్డి, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు మూర్తి, పాపయ్యపేట ప్రధానోపాధ్యాయులు జోసఫ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుదక్షిణ సేవా సంస్థ ద్వారా నిత్య అన్నదాన కార్యక్రమం



**వరంగల్ :జనవరి 11,** ముక్కోటి ఏకాదశిని పురస్కరిం చుకొని శ్రీ శే స్వర్గీయ పోరె డ్డి అనసూర్య, జనార్దన్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కూతురు అల్లుడు లక్ష్మిదేవి-వెంకటరామిరెడ్డి దంపతులు వృద్ధులకు, వికలాంగులకు, అనాధలకు నిత్యాన్నదానం లో సహాయం చేయడం జరిగింది. నిత్యాన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు గురుదక్షిణ సేవ సంస్థ ద్వారా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# మద్నూర్: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా





**ఆర్టీవో రజిని వాహనదారులకు గులాబీలతో అభినందనలు**

**మద్నూర్: జనవరి 11,** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సలాబత్పూర్ గ్రామం వద్ద జాతీయ రహదారి 161 పై రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, వాహనాలు నడుపుతున్న వారికి మద్నూర్ ఎస్సైవిజయ్ కొండ, ఆర్టీవో రజిని గులాబీ పువ్వు అందజేసి అభినందనలు తెలిపారు. రవాణ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వాహనాలు నడుపు వారికి నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మొయినోద్దిన్, సిబ్బంది హోంగార్డు విట్టల్, పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బిజేవైయం పట్టణ అధ్యక్షుడికి ఘన సన్మానం



**కోరుట్ల , జనవరి 11:**జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయంలో శనివారం నిర్వహించిన వేడుకల్లో రాజకీయ రంగంలో సేవలందిస్తున్న యువ నాయకుడు, భారతీయ జనతా యువ మోర్చా పట్టణ అధ్యక్షులు కలాల సాయి చంద్ ను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, పాఠశాల నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించి, మెమోంటోను అందజేశారు.

# పలువురిని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు





**కోరుట్ల , జనవరి 11:**బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ మామ కోరుట్ల పట్టణానికి చెందిన విశ్రాంతప్రభుత్వఉపాధ్యాయులు వాసం బూమానందంమాజీ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ గుడ్లమనోహర్ తల్లి గంగు బాయి సాయిబాబా దేవస్థానం మాజీ చైర్మన్ అల్లాడి రామేశ లు ఇటీవల మరణించగా ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావుబాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు జువ్వాడి కృష్ణారావు వెంట మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రైతుల అభివృద్ధికి పెద్ద పేట పగిడేరు ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శించిన

**రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 11 :**కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రాష్ట్ర రైతాంగ అభివృద్ధికి పెద్ద పేట వేస్తున్నదని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పినపాక నియోజకవర్గం పరిధిలోని పగిడేరు లో డీసీఎంఎస్ ద్వారా నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం కొత్వాలసందర్శించారు. తూకం వేయు విధానం, తూర్పార పట్టడం, లారీ ల ద్వారా ధాన్యం రవాణా విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేపట్టి తిరిగి వారికి రుణాలు ఇస్తున్నదన్నారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర చెల్లిస్తూ సన్నబియ్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన వారికి క్వింటాలుకు 500 రూ// బోనస్ గా ఇస్తున్నదన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర ఇస్తూ దళారీల నుండి రైతులను కాపాడుతున్నదన్నారు. త్వరలోనే రైతు భరోసా 12 వేల రూపాయలు ఎకరానికి ఇవ్వనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పగిడేరు మాజీ సర్పంచ్ తాటి భిక్షం, పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన

**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 11 :**హైదరాబాద్ తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ని హైదరాబాద్ ఎస్సీ ,ఎస్టీ కమిషన్ కార్యాలయం లో కలిసి సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం (రిజిస్ట్రేషన్ నెంబర్: 140/2018) 2025 నూతన సంవ త్సర క్యాలెండర్ ని ఆవిష్కరణ చేసినారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు, జిమ్మిడి మల్లేష్ ట్రెజరర్, సెంట్రల్ కమిటీ మెంబర్ బందెల విజయేందర్,
బత్తుల వెంకటేశ్వర్లు సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్, మోర రమేష్ కుమార్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్, దేగల ప్రవీణ్ శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్, ఉట్ల గణేష్, మొగిలి పాక రవి, నక్క సుమన్ ఆరేపల్లి హరీష్ ఆర్ జి వన్ ఏరియా తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లులో బీసీ కోటపై స్పష్టతనివ్వాలి




**హుజూరాబాద్, జనవరి 11:**హుజూరాబాద్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన మండల సరితను బిసి అజాది మహిళ సమైక్య మండల అధ్యక్షురాలుగా నియమిస్తూ బీసీ ఆజాతి ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కు మార్, జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్ లు ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం రోజున హుజూరాబాద్ మండలంలోని శాలపల్లి గ్రామంలో జరిగిన బీసీ మహిళ సమావేశంలో వారిని ఏకగ్రీవంగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళా బిల్లులో బీసీ కోటపై స్పష్టతనివ్వాలని, బీసీమహిళల ఐక్యతతో రాజ్యాధికార సాధన కోసం కృషి చేయాలని, గ్రామ గ్రామాన బీసీల ఐక్యతతో పోరాటాన్ని కొనసాగించాలని కోరారు. సావిత్రిబాయి పూలే, చాకలి ఐలమ్మ, సమ్మక్క సారక్కల స్ఫూర్తితో జాతీయ మహిళా బిల్లులో బీసీల వాటా కోసం పోరాటాన్ని చేస్తామని అన్నారు. అనంతరం నియమించబడిననాయకురాలు మండల సరిత మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ నియామకం చేపట్టినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. బీసీల ఉద్యమ బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు. తన నియమకానికి కృషిచేసిన జిల్లా కన్వీనర్ చిలక మారి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, నాయకురాలు బింగి రాణి, బీసీ ఆజాది మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు చిందం సునీత, జిల్లా అధ్యక్షురాలు తేజశ్రీ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక కొత్తగూడెం మేదర బస్తీ లోని శ్రీ రాగా స్కూల్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు







**ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనగర్ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 11 :**కొత్తగూడెం ఈ సందర్భంగా స్కూల్ ఆవరణం అంతా పూల దండలు ,పచ్చని తోరణాలు ,బెలూన్లతో పతంగులతో అలంకరించారు. ప్లే స్కూల్ పిల్లల ఫ్యాన్సీ డ్రెస్సులు అలరించాయి.
పిల్లలకు ముగ్గులు, మెహందీ , కైట్స్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా లక్ష్మీ దేవిపల్లి ఉప సర్పంచ్ శ్రీ లగడ పాటి.రమేష్ 20 వ వార్డు కౌన్సిలర్ శ్రీ పూర్ణ స్టేట్ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ మొగిలి రైల్వే డిపార్టుమెంట్ నుండి శ్రీ మురళీ సుదర్శన్ విచ్చేసారు..ముందుగా అందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ కృష్ణుడికి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం భోగి మంటలు వేశారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. అతిథులు మాట్లాడుతూ శ్రీ రాగా స్కూల్ మేనేజ్మెంట్ , స్టాఫ్ కలిసి పిల్లలకు విద్య తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ ఇటు చదువుల్లో మరియు పోటీ పరీక్షల్లో , సైన్స్ ఫెయిర్ లో కూడా తీర్చి దిద్దు తూ రాష్ట్రం లోనే ముందంజలో వుందన్నారు..బహుమతులు సాధించిన వారిలో ఫస్ట్ ప్రైజ్ లు:- చాణక్య , సిమా రుహిన్,లిక్షిత్ , కైరున్నిస్స, సెకండ్ ప్రైజ్ లు:- శివ శంకర్,శిరిన్,హర్షిణి, జాహ్నవి ,థర్డ్ ప్రైజ్ లు:- నీరజ్ , నైన ప్రియ , సోనియా, కీర్తి , స్వాతి లు గెలుచుకున్నారు. ఈ బహుమతులు అతిథులతో కరస్పాండెంట్ మల్లారపు.వరప్రసాద్ మరియు కవితలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్య ,కౌశర్ , సర్వేశ్వర రావు ,రాంసింగ్ ,గాయత్రి , నాగమణి ,జ్యోతి , అనుష ,ధన లక్ష్మి , శోభ , నౌషిన్,రేష్మ తదితరులు పాల్గొన్నారు..

# ఏజెన్సీ ప్రాంతాలను కలుపుకొని కొత్తగూడెం కార్పొరేషన్ చేసే ఆలోచన విరమించుకోవాలి

**సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావత్ శ్రీనివాస్ నాయక్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 11 :**కొత్తగూడెం పట్టణ కేంద్రం శనివారం జరిగిన సేవాలాల్ సేన ముఖ్య నాయకులు సమావేశం లో వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ. కొత్తగూడెం పరిధిలోని రామవరం పాల్వంచ ఏజెన్సీ ప్రాంతం, సుజాతనగర్ మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీ లను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం మమ్మాటికి గిరిజన హక్కులను, హరించడమే అవుతుందని వారు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే గిరిజనులకు రావాల్సిన ఫలాలు, హక్కులు, చట్టాలు నీరు గారే ప్రమాదం ఉందన్నారు, కార్పొరేషన్ వ్యవస్థకు కార్పొరేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూరే విధంగా ఈ ఏర్పాటు ఉందని ఆయన ధ్వజమెత్తారు. గిరిజన చట్టాలు హక్కులను కాలరాసే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల 1/70 పిసా చట్టాల పరిరక్షణ ప్రశ్నార్థంకంగా మారుతుందని, ఉపాధి గ్రామీణ పథకం గిరిజనులు, రియల్ ఎస్టేట్ కార్పొరేట్ శక్తులతో గిరిజనేత రూల మెప్పు కోసమే కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు తెరమీదకు తీసు కోస్తున్నారని చెప్పారు. దీన్ని తిప్పి కొట్టడానికి ఈనెల 20న సేవాలాల్ సేన ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగు లోత్ బద్రు నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్. విద్యార్థి విభాగం రాష్ట్ర నా యకులు నాగేష్. సేవాలాల్ సేన సుజాతనగర్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్ వంశీ రా థో డ్, రాజా నాయక్ వీరేందర్ నాయక్ వినోద్ నాయక్ ప్రశాంత్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు


# కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు ఆళ్ళ మురళి గరీబ్ పేటలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 11 :**సుజాతనగర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అధిక సీట్లు గెలిపించుకొని, మండలంలో కాంగ్రెస్ సత్తా చాటాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. శుక్రవారం గరీబ్ పేట లోని రెడ్డిబోయిన వెంకన్న ఇంట్లో మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతు కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని గత ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుండి వచ్చిన మెజారిటీనే స్థానిక నాయకుల పనితీరుకు నిదర్శనమని అన్నారు. రేపు రాబోయే స్థానిక ఎన్నికల్లో బూత్ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచి పార్టీలోని కార్యకర్తలు నాయకులు అందరూ కలిసికట్టుగా మన పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసి అత్యధిక వార్డు సభ్యులు, పంచాయతి సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పిటిసి లను గెలిపించుకోవాలన్నారు.
ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంత్ రావు, ఓబీసీ సెల్ అధ్యక్షులు కసనబోయిన భద్రం, లక్ష్మణ్, కౌన్సిలర్ వై శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రుక్మిణి, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, ఏఎంసి మాజీ చైర్మన్ భూక్యా రాంబాబు, మాజీ ఎంపీటీసీ భద్రం, నాయకులు భాగం మోహన్ రావు, సుందర్ రాజ్, కేకే వాసు, పోస్ట్ ఆఫీస్ శ్రీను, పూర్ణ, బోడ రవి, కిసాన్ సెల్ జిల్లా సెక్రెటరీ శ్రీనివాసులు, కిసాన్ సెల్ నాయకులు పైడా రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కొటేష్ నాయక్, సుజాతనగర్ సోషల్ మీడియా అధ్యక్షులు వీరభద్రం, మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్న సంక్రాంత్రి బ్రహ్మోత్సవాలు షురూ.. యాగశాల ప్రవేశంతో అంకురార్పణ..

**శ్రీశైలం :** జ్యోతిర్లింగ క్షేత్రం, అష్టాదశ శక్తిపీఠమైన శ్రీశైల మహాక్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు శనివారం శాస్త్రోకంగా ప్రారంభమయ్యాయి. ఈవో శ్రీనివాసరావు దంపతులు సాంప్రదాయబద్ధంగా పసుపు,కుంకుమ, పూలు, పండ్లతో ముఖద్వారం నుంచి ఆలయ ప్రవేశం చేశారు. అనంతరం లోక కల్యాణం కాంక్షిస్తూ మకర సంక్రమణ పుణ్యకాలంలో ఏడు రోజుల పాటు పంచాహ్నిక దీక్షతో ఉత్సవాలు ఘనంగా జరగాలని భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లను వేడుకున్నారు. అతివృష్టి, అనావృష్టి నివారించబడి పంటలు బాగా పండి రైతాంగం సుభిక్షంగా ఉండాలని రుత్వికులు శివసంకల్పాన్ని పఠించారు. ఉత్సవాలు నిర్విఘ్నంగా



జరగాలని మొదట గణపతిపూజ, చండీశ్వర పూజ, కంకణ పూజ, కంకణధారణ, రుత్విగ్వరణం, అఖండదీప స్థాపన, వాస్తుపూజ, వాస్తుహోమం, ప్రధాన కళశ స్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అంకురార్పణలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని మట్టిని తీసు కుని 9 పాలికలలో వేసి నవధాన్యాలను అంకురారోపింజేసే క్రతు వును కనుల పండువగా జరిపారు. ఆ తర్వాత ధ్వజారోహణలో భాగంగా నూతన వస్త్రంపై పరమశివుని వాహనం, ప్రమద గణాదీశుడైన నందీశ్వరుడి ప్రతిమతోపాటు అష్టమంగళాలను చిత్రించిన నంది ధ్వజపటాన్ని చండీశ్వరస్వామి ఆవిష్కరించారు.

## ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతగిరి రవి



**-మరిపెడ :**కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వద్ద ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కి మంచి పేరును చూసి కొంతమంది ఓర్వలేక కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మరిపెడ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతగిరి రవి మాట్లాడుతూ కావాలని వక్ర బుద్ధితో.దుష్ప్రచారం చేస్తున్నారు. డాక్టర్ రాంచందర్ నాయక్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మంచోడు కానీ అధికారంలో వచ్చాక భూ దందాలకు అలవాటు పడ్డాడని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.ఎమ్మెల్యేగా డాక్టర్ రాంచందర్ నాయక్ గెలిచిన తర్వాత నుండి కొంతమంది పనిగట్టుకొని మరి దుష్ప్రచారం చేస్తున్నారు.గత 20 సంవత్సరాల నుండి డాక్టర్ రాంచందర్ నాయక్ రాజకీయాల్లో ఉన్నా.ఆయన ఎలాంటి వ్యక్తిత్వం ఎలాంటి మనిషి అనేది డోర్నకల్ నియోజకవర్గ ప్రజలందరికీ బాగా తెలుసు.రాజకీయంగా దెబ్బ తీసే విధంగా.చెడ్డ పేరు వచ్చే లాగా కుట్ర చేస్తున్నారు.భూదందాలకు పాల్పడుతున్నానని సోషల్ మీడియాలో కావాలని దుష్ప్రచారం చేశారు.రెవెన్యూ అధికారులను సంప్రదించకుండా పూర్తి స్థాయిలో విచారణ జరిపకుండా డాక్టర్ రాంచందర్ నాయక్ పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని మరిపెడ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతగిరి రవి తెలిపారు.
డాక్టర్ రాంచందర్ నాయక్ కి పదవులు ముఖ్యం కాదు.తప్పు చెయ్యరు.తల వంచడు.నియోజకవర్గ అభివృద్ధే తనకు ముఖ్యం.ప్రజల కోసమే పని చేసే గొప్ప వ్యక్తి,గెలుపు,ఓటములు రెండూ చూసిన వ్యక్తి.కుట్రలు అన్ని చట్టపరంగా ఎదుర్కుంటా,నీతి నిజాయితీగా పోరాడే వ్యక్తి డాక్టర్ రాంచందర్ నాయక్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రచారం చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాన"ని అనంతగిరి రవి అన్నారు.

## దుగ్యాల సేవలు చిరస్మరణీయం



**-తొర్రూరు :**మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు పాలకుర్తి (పాత చెన్నూరు) నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ లు అన్నారు.మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు 4వ వర్ధంతిని పురస్కరించుకొని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి, హరిప్రసాద్ లు మాట్లాడుతూ . బి ఏ ఎం ఎస్ చదివిన దుగ్యాల శ్రీనివాసరావు తొలినాళ్లలో వైద్యుడిగా సేవలు అందించారని, తదనంతరం రాజకీయాల్లో అడుగిడి పంథిని పిఎసిఎస్ చైర్మన్ గా రాజకీయాల్లో తొలి అడుగు వేశారన్నారు. 2004లో చెన్నూరు నియోజకవర్గ (ప్రస్తుత పాలకుర్తి) శాసనసభ్యుడిగా 13 రోజుల్లోనే అఖండ మెజారిటీతో గెలుపొంది కొత్త చరిత్ర లిఖించాడన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచాడని తెలిపారు. తొర్రూరు ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ సివిల్ కోర్టు, గిరిజన తండాలకు, మారుమూల గ్రామాలకు రహదారుల ఏర్పాటు, వందల కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత దుగ్యాలకే దక్కిందన్నారు. ప్రజా నాయకుడు మృతిచెందినా ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుగ్యాల అభిమానులు మిట్ట కోల లక్ష్మణ్, దేవరకొండ శ్రీనివాస్, బొమ్మర బోయిన వెంకన్న, తండా రవి, ఉమేష్, ఈశ్వర్, మురళి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన శిక్షణ కార్యక్రమం ఐఎన్టియుసి కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజేషన్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్



**మంచిర్యాల -**విజయవాడలో పారిశ్రామిక సంబంధాలు, పరిశ్రమల్లో రక్షణ, ఆరోగ్యం, ఘర్షణ వాతా వరణం నిర్మూలనకై మెరుగైన చర్చలు చేయడం తదితర అంశాలపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవ ంతంగా ముగిసి ందని ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ శనివారం విజయవాడ నుండి ఫోన్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమంలో పని ప్రదేశంలో రక్షణ ప్రాముఖ్యత, ఉద్యోగుల ఆరోగ్యంపై శ్రద్ధ, ఘర్షణ వాతావరణంలో చర్చలతో యాజమాన్యంతో కార్మిక డిమాండ్లపై ఎలా కార్మిక సంఘం పనిచేయాలి అనే అంశాలతో పాటు ఉద్యోగులపై మానసిక, శారీరక ఓత్తిడుల నివారణ, వేధింపులు అరికట్టడంలో కార్మిక సంఘం బాధ్యత, దేశ అభివృద్ధిలో కార్మిక రంగం ప్రాముఖ్యత గురించి సైతం తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జపాన్ ఇంటర్నేషనల్ లేబర్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎంతో విలువైన శిక్షణ ఇచ్చారని, గ్రూప్ డిస్కషన్ విభాగంలో అత్యుత్తమ ప్రజెంటేషన్ కు రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో అత్యున్నత ప్రతిభ ధృవీకరణ పత్రాన్ని జపాన్ ఇంటర్నేషనల్ లేబర్ ఫౌండేషన్ అధ్యక్షుడు యసునోబు అహిర సాన్, ఐఎన్టియుసి జాతీయ ఉపాధ్యక్షుడు ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మెంబర్ సత్యజిత్ రెడ్డి చేతుల మీదుగా పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంతో ఎన్నో కొత్త విషయాలను తెలుసుకునే అవకాశం వచ్చిందని, తనకు ఈ గొప్ప అవకాశం ఇచ్చినందుకు ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి కి, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్, ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్రాంతి పండుగ ఉత్సవాలు సందర్భంగా వాసవి హై స్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు

**ఆ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్.. ఇది కొంచెం డిఫరెంట్.!**




**తేదీ, జనవరి, 11, 2025 నిర్మల్ జిల్లా :**భైంసా పట్టణ కేంద్రంలోని వాసవి హై స్కూల్ మాత్రం వీటన్నింటితో పాటు మరొకటి కూడా నేర్పిస్తున్నారు.సంక్రాంతి పండుగ ఉత్సవాలు సందర్భంగా వాసవి హై స్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.సమాజంలో పిల్లలకు బతకడానికి వంటలు ఎలా తయారు చేయాలనే దానిపై అవగాహన కల్పించారు. పాఠశాలలో ఏడాదికొక్కసారి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి పిల్లలతో వంట ఎలా చేయాలో నేర్పిస్తున్నారు. ఒక్కో తరగతి విద్యార్థినులతో రెండు రకాల వంటలను తయారు చేయిస్తున్నారు. విద్యార్థినిలు క్యారెట్ హల్వా, పాయసం, రవ్వ లడ్డూలు, జొన్నరొట్టెలు, పూరీలు, మిర్చి బజ్జీలు ఇలా రకరకాల పిండి వంటలు చేశారు.చిన్నారులు ఉత్సాహంగా పోటీపడి మరీ తమ చేతులతో వంటలను ఎంతో రుచికరంగా తయారు చేసి అబ్బురపరిచారు.ప్రైవేటు పాఠశాలల్లో అధికంగా నిర్వహించే ఇలాంటి కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే వాసవి హైస్కూల్ భైంసా లో నిర్వహించడం ఎంతో సంతృప్తినిస్తోందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్లో భాగంగా తరగతి వారీగా ఒక్కో విద్యార్థిని రూ.5 నుంచి రూ.30 వరకు పోగు చేసుకుని వారు చేయాలనుకున్న వంటలకు అయ్యే సామగ్రిని కొనుగోలు చేసుకుంటారు.స్కూల్ విద్యార్థులు బడికి వచ్చే సమయంలో ఇంటి నుంచి వంట పాత్రలను వెంట తెచ్చుకున్నారు. పాఠశాల ఆవరణలో తరగతి వారీగా విడిపోయి పరదాలతో డేరా వేసుకుని కాగితాలతో తయారు చేసిన కళాకృతులతో అలంకరించుకున్నారు. వాటి సమీపంలోనే కట్టెల పొయ్యి పెట్టి రుచికరమైన వంటలు చేశారు. పూర్తయిన వంటలను ప్రదర్శనగా పెట్టారు. ఉపాధ్యాయినులు వాటిని రుచి చూసి ప్రశంసలు ఇచ్చారు. ఇంట్లో కనీసం అమ్మకు కూడా సాయం చేయని చేతులు.. తమ పిల్లలు కిచెన్?లోకి వస్తే చేతులు కందిపోతాయేమో అని ఆలోచించే తల్లులు.. వీరు చేసిన వంటలు చూసి మురిసిపోవాల్సిందే మరి. వంటింట్లోకైనా వెళ్లని తమకు.. సులభంగా ఎలా తయారు చేయాలో నేర్పించడం ఎంతో సంతో షంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఇకపై ఇంట్లో అమ్మకు వంట చేయ డంలో సహాయపడటానికి ఇది ఎంతో దోహద పడుతుందని సంబరపడిపోతున్నారు.ఈ కార్యక్ర మంలోఈ ఫుడ్ ఫెస్టివల్ లో వాసవి హై స్కూల్ డైరెక్టర్ రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయుడు హరి ప్ర సాద్, అడ్మిని స్ట్రేషన్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, తో సహా వి ద్యార్థుల తల్లిదండ్రులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సంచార జాతుల సంక్షేమం కోసం ఒడ్డే ఓబన్న అలుపెరగని పోరాటం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పురుషోత్తం నాయక్



**మంచిర్యాల :-**సంచార జాతుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు ఒడ్డే ఓబన్న అని జిల్లా వెనుకబడిన తరగ ˇతుల సంక్షేమ శాఖ అధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒడ్డే ఓబన్న 218వ జయంతి కార్యక్రమానికి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నేరటి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, వడ్డెర కుల సంఘాల ప్రతినిధులతో కలిసి ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ, మహనీయుల చరిత్రను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఒడ్డే ఓబన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమలో రేనాడు ప్రాంతంలో 1816 సంవత్సరం జనవరి 11వ తేదీన జన్మించి, 18వ శతాబ్దంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా సంచార జాతులకు నాయకత్వం వహించాడని, గెరిల్లా యుద్ధ పద్ధతిలో పోరాడాడని, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దౌర్జన్యాలను ఎదుర్కొని తన జాతులను కాపాడుకున్న మహనీయుడు అని కొనియాడారు. ప్రభుత్వం ఓబన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకలపై కేసులు పెట్టడం అప్రజాస్వామికం

**-తొర్రూరు :**ప్రభుత్వ పాలన వైఫల్యాలపై ప్రశ్నించే గొంతుకలపై కేసులు పెట్టడం అప్రజా స్వామికమని మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.ఆర్జీ టీవీ జర్నలిస్టు రాజ్ కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో నిరసన తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, సీనియర్ నేత డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావులతో కలిసి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రభుత్వ వైఫల్యాలను, సమాజంలోని లోటుపాట్లను సమాజానికి తెలియజేసే బాధ్యత జర్నలిస్టులపై ఉంటుందని, దానిలో భాగంగానే ఆర్జీ టీవీ జర్నలిస్టు రాజ్ కుమార్ ప్రభుత్వ వైఫల్యాలను వెలుగులోకి తీసుకువచ్చాడన్నారు. దాన్ని ఓర్చుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం దారుణమని తెలిపారు. నియోజకవర్గానికి




చెందిన గిరిజన జర్నలిస్టు రాజ్ కుమార్ ను అరెస్టు చేయడంలో నియోజకవర్గ ప్రజాప్రతిని ధుల హస్తం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో అరాచకం రాజ్యమేలుతోందని, అన్యాయాన్ని ప్రశ్నిస్తే దాడులు, అక్రమాలపై నిలదీస్తే కేసులు, నిరసన తెలిపితే అణిచివేయడం ఈ ప్రభుత్వంలో కనిపిస్తుందని తెలిపారు. అడుగడుగునా సీఎం రేవంత్ రెడ్డి నియంతృత్వ పోగడలతో పాలన సాగిస్తున్నాడని విమర్శించారు. సమాజానికి నాలుగో స్తంభమైన మీడియాపై ఆంక్షలు, కేసులు, అరెస్టులు ప్రజాస్వామ్య వాతావరణాన్ని దెబ్బతీయ టమేనన్నారు. నియోజకవర్గంలో పాలన గాడి తప్పిందని, షాడో ఎమ్మెల్యే పాలన పాలకుర్తిలో కొనసాగుతుందన్నారు. పాలకుర్తిలో పాలనపై ప్రశ్నించిన జర్నలిస్టు ఉపేందర్ను గతంలో ఇబ్బందుల గురి చేశారని, ప్రస్తుతం రాజ్ కుమార్ ను సైతం అక్రమ కేసు బనాయించి ఇబ్బంది పెట్టారన్నారు. వెంటనే గిరిజన జర్నలిస్టు రాజ్ కుమార్ పై పెట్టిన కేసులు ఎత్తివేయడంతో పాటు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పెద్ద వంగర మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నాయకులు రామిని శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, శ్రీరామ్ సుధీర్, ఎన్నమనేని శ్రీనివాసరావు, రాయిశెట్టి వెంకన్న, జనార్ధన్ రాజు, కాలు నాయక్, స్వామి నాయక్, కుమారస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ పూట పస్తులేనా..? సింగరేణి ఉత్తర్వులను అమలు చేయడంలో అధికారులు విఫలం

**(ఎస్సికేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్**



**మందమర్రి:-**సింగరేణి అధికారుల నిర్లక్ష్యంతో వేతనాలు రాక కాంట్రాక్ట్ కార్మికులు పండుగ పూట పస్తులు ఉండే పరిస్థితి నెలకొందని, యాజమాన్యం ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ శనివారం ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియా పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల 7న వేతనాలు ఇప్పించడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే నెలంతా కష్టపడి పని చేసిన వేతనాలు రాక, పండుగ పూట సైతం కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు కాంట్రాక్టర్ బిల్లులతో సంబంధం లేకుండా, ప్రతినెల 7న జీతం చిట్టీలు, వేతనాలు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసిన, దానిని అమలు చేయడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. 7న వేతనాలు ఇవ్వని కాంట్రాక్టర్ల పైన ఎలాంటి చర్యలు అధికారులు తీసుకోకపోవడం మూలంగా కాంట్రాక్టర్లకు వీలైనప్పుడు మాత్రమే కార్మికులకు వేతనాలు చెల్లించే పరిస్థితి నెలకొందని, దీని మూలంగా నెలంతా కష్టపడి పనిచేసిన, ఎప్పుడు వేతనాలు వస్తాయో తెలియని అయోమయంలో కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఏరియా పరిధిలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల విషయంలో ప్రతినెల ఇదే తంతు కొనసాగుతుందని, అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చిన, అది నీటి మూట గానే మిగిలిపోతుందే తప్ప, ఆ కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకున్న దాఖలాలే లేవన్నారు. సింగరేణికి నిత్యం పనిచేసేది కార్మికులే
అయిన కానీ అధికారులు మాత్రం కాంట్రాక్టర్లకే మద్దతు ఇవ్వడం, కార్మికుల బాధలను పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అదేవిధంగా ఆర్కెపి సిహెచ్పి లో రైల్వేసైడ్ కార్మికులు, బి జోన్ సివిక్ కాంట్రాక్టు కార్మికులు ఈ విధంగా ఏ సెక్షన్ లో చూసిన, ఎప్పుడు వేతనాలు పడతాయో తెలియని దుస్థితి కనబడుతుందని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఇప్పించడంలో సానుకూలంగా స్పందించి, ప్రతి నెల 7న వేతనాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసే కాంట్రాక్టర్ల పైన తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన, ఆందోళన పోరాటాలకు సంసిద్ధమవుతామని తెలిపారు.

## బంజర తండాలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ



**కురవి :**మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంజర తండాలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బాణోత్ బిల్యా నాయక్ అధ్యక్షత న మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీ బంజర తండాలో పార్టీ జెండా ఆవిష్కరించి ప్రజలకు అభినందనలు తెలియజేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాత ప్రభుత్వమని,పేదల ప్రభుత్వమని,రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమం శరవేగంగా ఉంటుందని,ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు బలగాని శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి అవిరే మోహన్ రావు,జిల్లా నాయకులు బండి శ్రీనివాస్,బండి లక్ష్మారెడ్డి,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్, అయ్యగారిపల్లి గ్రామ అధ్యక్షుడు దొంగల జనార్ధన్ రెడ్డి,కందికొండ గ్రామ అధ్యక్షుడు దువ్వ సైదులు,సీనియర్ నాయకులు ముత్తిలింగం, వెంకన్న,జక్కుల నాగన్న,యూత్ ఉపాధ్యక్షుడు దయ్యాల శ్రీధర్,పొన్నబోయిన లక్ష్మినారి,నూకల నాగన్న,సుఖేందర్ రెడ్డి,సిలివేరు ఉపేందర్,మలోత్ భద్రు,లావుడ్యా నాగార్జున, బాదావత్ బీమా,బాణోత్రాములు,అంగోత్లోత్.వెంకన్న, ౦ంగిలాల్,నెహ్రూ,చిన్న,నంద,రమేష్,మలోత్ హిరానీ,సోని,ఇస్లావత్ లక్ష్మీ,అంజ,బూబా,బాణోత్ హుస్సేని తదితరులు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న... 12 వాహనాలను సీజ్ చేసిన పాల్వంచ వెహికల్ ఇన్స్పెక్టర్ భీమ్ సింగ్



**పాల్వంచ:**నిబంధనలో తిరుగుతున్న ఇతర రాష్ట్రాల బస్సులపై కొరడా జులిపించిన రవాణా శాఖ అధికారులు పాల్వంచ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి బీమ్ సింగ్. శనివారం ఆర్టిఏ చెక్ పోస్ట్ పాల్వంచ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సరైన పత్రాలు లేని 12 వాహనాలను తనిఖీ చేసి, జరిమానా విధించడం జరిగిందని వెహికల్ ఇన్స్పెక్టర్ భీమ్ సింగ్ తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవర్ కానిస్టేబుల్ ఎన్. శివయ్య చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగన్నగూడ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 ప్రారంభం



### ప్రీమియర్ లీగ్ లో పాల్గొన్న నాలుగు క్రికెట్ జట్లు గంగన్నగూడ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 ని ప్రారంభించిన పి ఏ సి ఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి

**షాద్ నగర్ జనవరి11:**కొందుర్గు మండలం గంగన్నగూడ గ్రామంలో గంగన్నగూడ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 కి ముఖ్యఅతిథిగా పి ఏ సి ఎస్ చైర్మన్ చిట్టెం దామోదర్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని క్రీడల వల్ల శరీర దారుఢ్యం పెరుగుతుందని క్రీడల వల్ల శరీరానికి వ్యాయామం జరుగుతుందని తద్వారా చాలా రకాల రోగాలకు దూరంగా ఉంటామని అన్నారు గంగన్నగూడ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 లో నాలుగు జట్లు పాల్గొంటున్నాయి ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు శివారెడ్డి, కృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి, ఇంద్రారెడ్డి, విక్రం రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, సత్యం రెడ్డి, సంజీవరెడ్డి, రాజశేఖర్ రెడ్డి మరియు రాజు అలియాస్ రోహిత్ శర్మ , సంతోష్ రెడ్డి , మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 108 ఉద్యోగికి రెండవసారి రాష్టస్థాయిలో ఉత్తమ ఉద్యోగి అవార్డు




**11/1/2025/ నారాయణపేట జిల్లా :** జనవరి 11, నారాయణపేట మండల కేంద్రంలోని పేరపల గ్రామానికి చెందిన రాజ్ కుమార్ కు 108 అంబులెన్స్లో ఉత్తమ సేవలు అందించడంతో రాష్ట్రస్థాయిలో రెండవసారి ఉత్తమ ఉద్యోగి అవార్డు దక్కింది. గత పది సంవత్సరాలు నుంచి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గావిధులు నిర్వహిస్తున్నాడు. తన విధి నిర్వహణలో భాగంగా రాష్ట్రస్థాయిలో రెండవసారి ఉత్తమ ప్రతిభ కనబరిచి, తెలంగాణ రాష్ట్రం నుంచి నియోనేటల్ అంబులెన్స్ లో నవజాత శిశువునురక్షించి నందుకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ108 ఉద్యోగి అవార్డును జీవీకే ఈఎంఆరఐ తెలంగాణ రాష్ట్ర108 స్టేట్ హెడ్ ఖలీదు, ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ అధికారి రవికుమార్ గారిచే అందుకోవడం జరిగింది. రాష్ట్రస్థాయిలో రెండవసారి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగి అవార్డు మన నారాయణపేట జిల్లాకు రావడం అనేది ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని, 108 జిల్లా అధికారి రాఘవేందర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన రాజ్ కుమార్ను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వారి కుటుంబసభ్యులు, గ్రామ ప్రజలు అభినందించారు

# ఎలికట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### ఆకట్టుకున్న విద్యార్థినిల ముగ్గుల పోటీలు
### ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి పదివేల నగదు బహుమతి అందజేసిన మాజీ సర్పంచ్ సాయి ప్రసాద్ యాదవ్



**షాద్ నగర్ జనవరి11:**సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సక్కుబాయి గారి ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ సంక్రాంతి సంబరాల్లో విద్యార్థినిలు వేసిన రంగవల్లికలు పలువురిని ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ మాజీ సర్పంచ్ ముదిగొండ సాయిప్రసాద్ యాదవ్ పాల్గొని



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు పదివేల రూపాయల నగదు బహు మతులను, మరియు పతంగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే ఉన్న త లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని పట్టుదలతో సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, కృష్ణమ్మ, ప్రవీణ్ కుమార్ రాథోడ్, అరుణ, రేణుక, మాలతి, స్వప్న, ఎస్ ఓ మోహన్, గ్రామస్తులు సంబరపు బాలకృష్ణ, ప్రవల్లిక, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# నంది అవార్డు గ్రహీత కుంగ్ ఫు మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ)

### తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి సౌజన్యంతో నంది అవార్డు పురస్కారం అందుకున్న కుంగ్ ఫు మాస్టర్ ఎండి అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ )






**షాద్ నగర్ జనవరి11:** తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు 2025 లో భాగంగా తెలుగు వెలుగు నంది పురస్కారాల మహోత్సవం వేదిక శ్రీ త్యాగరాయ గాన సభ హైదరాబాద్ నందు ఘనంగా జరిగాయి. ఈ క్రమంలో కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ రంగంలో విశిష్ట కృషి చేసినందుకు తెలుగు వెలుగు నంది పురస్కారం కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి సౌజన్యంతో నంది అవార్డును రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచ్ ఎండి అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ) అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ జన్మ ఎతినందుకు ఎంతో కొంత సార్ధకత ఉండాలి ఏదో సాధించాలి తాను కొందరికైనా మార్గదర్శకంగా ఉండాలి అని ఏ కొందరిలోనో ఆ తపన ఉంటుంది. అలాంటి వారే చరిత్రలో నిలిచి పోతారు అని అన్నారు.అటువంటి ఆణిముత్యం లాంటి అతిరథ మహారథులు హేమహేమీలు తమ ప్రతిభ పాటవాలను నలుగురికి పంచుతూ ఎన్నో అద్భుతాలు సృష్టించాలని ఆకాంక్షిస్తూ ఇలాంటి విజయాలను భవిష్యత్తులో మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.

# సంక్రాంతి రైతన్నల పండుగ

### షేక్ అబ్దుల్ బాసిత్



**భద్రాద్రి కొత్తగూడెం :** సంక్రాంతి రైతన్నల పంటల పండగని మోడ్రన్ ఇక్రా స్కూల్ కరస్పా ండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. కొత్తగూడెం మునిసిపాలిటీ లోని 12వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరంలోని మోడ్రన్ ఇక్రా స్కూల్ లో శనివారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట దిగుబడి ఇంటికి తెచ్చుకుని కొత్త ఆశలు ఆశయాలతో నూతన జీవితానికి నాంది పలుకుతూ రైతన్నలు జరుపుకునే పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. ఈ పండగ కులమతాలకు అతీతంగా అందరూ జరుపుకొన వలసిన పండుగ అన్నారు. మనందరికీ అన్నం పెట్టే రైతన్నను గౌరవించాలని ప్రతి విషయంలోనూ వారికి పెద్ద పీట వేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతుల మీద చేసిన ప్రసంగాలు ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, ఉపాధ్యాయులు సరస్వతి, శిరీషా లక్ష్మీ ప్రసన్న, సల్మా , అనితా, నుసరత్, ఖాజా, విజయలక్ష్మీ, నీలా, లతీఫా తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి రక్తం దానం చేసిన ఆదిత్య హాస్పిటల్ స్టాఫ్ అయినటువంటి రాము ఆన్న



**తేదీ, జనవరి, 11, 2025** శనివారం రోజున **నిర్మల్ జిల్లా :**బైంసా పట్టణ ంలో.సాక్షిమెట ర్నిటీఏరియాహాస్పిటల్లో పేషెంట్ నేమ్. రాధ వయసు 27 సంవత్సరాలు హస్బెండ్ నేమ్ దినేష్ఎమర్జన్సీ డెలివరీ కేస్ కు ఆపరేషను కోరకు రక్తము అవసరము ఉండగా డాక్టరు పద్మావతి మేడం చెప్పగానే తన వంతు సామాజం కోసం సేవ చేస్త అనీ వెంటనే ఫోన్ చెసిన వెంటనే రాము అన్న స్పందించి జివందన్ రక్తనిధి కేంద్రానికి వచ్చి తన అమూల్యమైన ఓ నెగెటివ్ రక్తము ఇవ్వడం జరిగింది . ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది. రక్తం ఇచ్చిన దాత రాము అన్న కు ప్రత్యేక ధన్యవాదములు. ఇపట్టి వరకు 9 టైమ్స్ రక్తము ఇవ్వడం జరిగింది.. ఇది బాగ అరుదుగా ఉండే బ్లడ్ గ్రూప్స్.ఇది 100 లో ఒక్కరికీ ఉండే బ్లడ్ గ్రూప్.ఇలాగానే ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మనస్పూర్తిగా క్నోకుంటున్నాను
ఆపదలో మేమున్నాం అంటున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ అండ్ టీం భైంసా.

# కలెక్టరేట్ లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**తేదీ. జనవరి 11, 2025 నిర్మల్:** జిల్లా కేంద్రంలోశనివారం రోజున కలెక్టరేట్ లో నీ సమావేశం మందిరంలో వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలను వేసి అంజలి ఘటించారు. వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సంపంగి ప్రభాకర్ మాట్లాడుతూ, పీడిత వర్గాల హక్కుల కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి ఓబన్న అని తెలిపారు. వడ్డెర జాతి వారు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్నప్పుడు రేనాటి పాలెగాళ్లకు, కంపెనీ పాలెగాళ్లకు చెల్లించే జీతభత్యాలు విషయంలో మొదలైన సంఘర్షణ సాయుధ పోరాటంగా మారుటలో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయిధ పోరాటానికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా వ్యవహరించారన్నారు. ఇటువంటి పోరాట యోధుల జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ఇటువంటి వ్యక్తుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా నేటి తరాలకు వారి పోరాట గాధల్ని తెలిపిన వారిమవుతామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, సహాయ వెనుకబడిన తరగతుల అధికారి సత్యనారాయణ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు ఖాలిక్, ఇతర అధికారు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన బండారి వెంకన్న,చిలువేరు సమ్మయ్య గౌడ్



**-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల లొని బేరువాడ గ్రామంలో శనివారం ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథులుగా పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ లు హాజరై కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఎ సి ఎస్ చైర్మన్ బండారి వెంకన్న మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం తో పాటు ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడతాయని, యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచి మార్గం వైపు నడవడానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ యువతలో ఉన్న క్రీడా విజ్ఞానాన్ని తెలుసుకొని వారిలో ఉండే క్రీడా ప్రతిభను వెలికి
తీయడానికి,యువతకు క్రీడా స్ఫూర్తిని అందచేయడం కొరకు, వారిలో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుటకు ఉపయోగపడే విధంగా ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ షటిల్ డాన్స్ పోటీలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని ఏకలవ్య యూత్ సభ్యులనుఅభినందించారు.ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బేరువాడ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జూకంటి బాల కొమరయ్య,ఎర్రం శెట్టి అశోక్,ముదిగిరి చిన్న సాంబయ్య, రామకృష్ణ పబ్బతి ప్రశాంత్ గౌడ్,కొండేటి కళాధర్,ఏకలవ్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం బస్తాలను గుర్తు తెలియని వ్యక్తులు



**-నెల్లికుదురు** :మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన రైతులు ఎండి. జిలాని ఫాష కు చెందిన 45 వడ్ల బస్తాలు, బొమ్మ రాతి యాకన్న కు చెందిన ఐదు వడ్ల బస్తాలను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం తెల్లవారుజామున వాహనంలో ఎత్తుకెళ్లారు. ఎస్సై.రమేష్ బాబు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విచారణ చేసి నిందితులను పట్టుకుంటామని తెలియజేశారు.

# బానిసల్లాగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

### అధికారుల నిర్లక్ష్యమే కాంట్రాక్టర్ కొండంత బలం
### బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల దుస్థితి
### సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

**మంచిర్యాల:-**జిల్లాలోని బెల్లంపల్లి ఏరియా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు కట్టు బానిస లాగా పనిచేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి శనివారం ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెల్లంపల్లి




ఏరియా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు, చట్టబద్ధమైన సౌకర్యాలు ఎస్ఎస్వి క్రియేషన్స్ కాంట్రాక్ట్ సంస్థ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యం మూలంగా పనిచేస్తున్న కార్మికులకు ఏనాడు సక్రమంగా జీతాలు వచ్చిన పరిస్థితి లేదని, గత 6 నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. పిఎఫ్ పేరుతో కోత విధించిన డబ్బులు సైతం కార్మికుల ఖాతాలో జమ కావడం లేదని ఆరోపించారు. ఎప్పుడో ఒకసారి ఇచ్చే ఒకటి, రెండు నెలల వేతనాల్లో సైతం కమిషన్ పేరుతో వేలాది రూపాయలను కాంట్రాక్టర్ దౌర్జన్యంగా కోత విధించడం జరుగుతుందని తెలిపారు. కార్మికులు తమ బాధలను అధికారులకు చెప్పుకుంటే పనిలో నుంచి తొలగించడం జరుగుతుందని బెదిరింపులకు పాల్పడుతూ, భయాందోళన కల్పిస్తున్నారని ఆరోపించారు. 76 ఏళ్ల స్వాతంత్ర దేశంలో అమలవుతున్న వెట్టి చాకిరి నిర్మూలన చట్టం ఈ ఆసుపత్రి వర్కర్లకు వర్తించదన్నట్లుగా అధికారులు, కాంట్రాక్టర్ కలిసి కార్మికులతో వెట్టి చాకిరితో పనిచేయిస్తున్నారని విమర్శించారు. పలుమార్లు జిల్లా కలెక్టర్ కు, స్థానిక అధికారులకు తెలియజేసిన ఫలితం శూన్యమని, తమకు ఎలాంటి సంబంధం లేదన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని మూలంగా కాంట్రాక్టర్ తన ఇష్టానుసారం వ్యవహరిస్తూ, తనకు ఇష్టం వచ్చినప్పుడు వేతనాలు ఇస్తా, అప్పుడే తీసుకోండి, లేకుంటే పని లో నుంచి తప్పుకోండి అని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. వేతనాలు ఇవ్వడం లేదని అధికారులకు ఫిర్యాదు చేస్తే, పనిలో నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వము, అధికారులు పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తగిన విధంగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. దీని మూలంగా 6 నెలలుగా వేతనాలు రాక కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పండుగ పూట పస్తువులతో, అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికులకు రావాల్సిన 6 నెలల వేతనాలు ఇప్పిస్తూ, పిఎఫ్, చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయించాలని అదే విధంగా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులకు అండగా సిపిఎం పోరాట కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# కేఎల్ రాహుల్‌కు బీసీసీఐ వార్నింగ్.. చెప్పింది చెయ్ అంటూ



భారత క్రికెట్ బోర్డు చాలా విషయాల్లో కఠినంగా వ్యవహరిస్తోంది. ఒకప్పుడు ఆటగాళ్ల విషయంలో కాస్త చూసీ చూడనట్లు ఉండేది. కానీ ఇప్పుడు బీసీసీఐ పెద్దలు ప్రతి విషయంలో కచ్చితత్వంతో ఉంటున్నారు. తమ మాట వినని ఆటగాళ్ల మీద కఠిన చర్యలు తీసుకుంటున్నారు. తమను కాదని ఓవరాక్షన్ చేసిన ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ మీద బోర్డు బ్యాన్ విధించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి బీసీసీఐ ఏం చెబితే అదే వింటున్నారు ఆటగాళ్లు. ఈ క్రమంలో తాజాగా స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌కు బోర్డు వార్నింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారంది. అసలు ఏం జరిగింది? రాహుల్‌ను బోర్డు హెచ్చరించడానికి గల కారణాలు ఏంటి? అనేది ఇప్పుడు చూద్దాం..నో రెస్ట్!ఇటీవల వరుస క్రికెట్‌తో అలసిపోయాడు కేఎల్ రాహుల్. డొమెస్టిక్ క్రికెట్‌తో పాటు బంగ్లాదేశ్ సిరీస్, న్యూజిలాండ్ సిరీస్, ఆస్ట్రేలియా టూర్.. ఇలా బ్యాక్ టు బ్యాక్ మ్యాచులతో బిజీ అయిపోయాడు. దీంతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ముగియగానే కొన్నాళ్లు విశ్రాంతి తీసుకోవాలని భావించాడు. స్వదేశానికి వచ్చాక రెస్ట్ మోడ్‌లోకి వెళ్లాలని అనుకున్నాడు. దేశవాళీ టోర్నీలకు దూరంగా ఉండాలని అనుకున్నాడు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు రెస్ట్ తీసుకొని బ్యాటింగ్ టెక్నిక్స్, ఫిట్‌నెస్‌ను ఇంప్రూవ్ చేసుకోవాలని డిసైడ్ అయ్యాడు. దీంతో వచ్చే నెలలో జరిగే ఇంగ్లండ్ సిరీస్‌లోనూ ఆడొద్దని అనుకున్నాడు. అయితే అతడికి బీసీసీఐ వార్నింగ్ ఇచ్చిందని తెలుస్తోంది. ఆ సిరీస్‌లో తప్పనిసరిగా ఆడాలని ఆదేశించిందట.యూ-టర్న్!రాహుల్‌కు తొలుత రెస్ట్ ఇవ్వాలని సెలెక్టర్లు భావించారట. ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరిగే సిరీస్‌కు అతడికి విశ్రాంతిని ఇవ్వాలని అనుకున్నారట. అయితే ఫిబ్రవరిలో జరిగే చాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియాలోని ప్రతి ప్లేయర్ పూర్తి ఫిట్‌నెస్, ఫామ్‌తో ఉండాలని సెలెక్టర్లు డిసైడ్ అయ్యారట. అందులో భాగంగానే ఆ సిరీస్‌లో ఆడాలని, ప్రిపరేషన్స్ మొదలుపెట్టాలని రాహుల్‌ను ఆదేశించారట. నో రెస్ట్.. ఆడాల్సిందేనని హెచ్చరించారని సమాచారం.
కాగా, అప్పట్లో డొమెస్టిక్ క్రికెట్‌లో ఆడాలని అయ్యర్, పంత్‌ను బీసీసీఐ ఆదేశించడం, వాళ్లు మాట వినకపోవడంతో కాంట్రాక్ట్ రద్దు చేయడం తెలిసిందే. దీన్ని దృష్టిలో ఉంచుకొని బోర్డు మాట వినాలని రాహుల్ నిర్ణయించుకున్నాడని వినిపిస్తోంది.

# కెప్టెన్‌గా కోహ్లి.. ఒక్క మాటతో తేల్చేసిన హెడ్ కోచ్



టీమిండియా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పి చాన్నాళ్లు కావొస్తోంది. అటు భారత జట్టుతో పాటు ఇటు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్సీ పోస్ట్‌కూ అతడు దూరంగా ఉంటున్నాడు. తన ఆటేదో తాను ఆడుకోవడం అన్నట్లు ఉంటున్నాడు. అలాగని బాధ్యతలను విస్మరించడం లేదు. సీనియర్ ఆటగాడిగా తన రెస్పాన్సిబిలిటీస్ తాను నిర్వర్తిస్తున్నాడు. కెప్టెన్, వైస్ కెప్టెన్‌కు ఎప్పటికప్పుడు సరైన సజెషన్స్, గైడెన్స్ ఇస్తూ అండగా ఉంటున్నాడు. రీసెంట్‌గా సిడ్నీ టెస్ట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా గాయంతో మ్యాచ్ మధ్యలో నుంచి వైదొలగడంతో కెప్టెన్సీ చేపట్టి టీమ్‌ను నడిపించాడు. అయితే పూర్తి స్థాయి సారథిగా విరాట్‌ను చూసి చాలా కాలం అవుతోంది. త్వరలో ఇది నిజం కానుందని తెలుస్తోంది.చార్జ్ తీసుకుంటాడా?భారత టెస్ట్ జట్టుకు కోహ్లీని కెప్టెన్ చేస్తారని కొన్నాళ్లుగా ఊహాగానాలు జోరందుకున్నాయి. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ ఫెయిల్యూర్, టీమ్ వరుస ఓటములతో ఆ పోస్ట్‌ను కోహ్లీకి అప్పగిస్తారని వినిపిస్తోంది. అదే తరుణంలో అటు ఐపీఎల్‌లో ఆర్సీబీకి సారథిగా విరాట్‌ను నియమిస్తారనే పుకార్లు కూడా జోరందుకున్నాయి. టీమ్‌కు కెప్టెన్ లేకపోవడంతో సీనియర్ అయిన కోహ్లీకే ఆ బాధ్యతలు ఇస్తారని సమాచారం. అటు ఇంటర్నేషనల్ క్రికెట్, ఇటు ఫ్రాంచైజీ క్రికెట్‌లో సారథిగా ఒకేమారు కింగ్ పేరు వినిపిస్తున్న తరుణంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ స్పందించాడు. వచ్చే సీజన్‌లో ఆర్సీబీ టీమ్‌ను కోహ్లీ నడుపుతాడా? లేదా? అనేది తేల్చేశాడు. ఆండీ ఫ్లవర్ ఏమన్నాడంటే..తొందర ఎందుకు?'కెప్టెన్సీపై ఇప్పుడే ఏమీ చెప్పలేం. దానికి ఇంకాస్త టైమ్ పడుతుంది. మరికొన్నాళ్లు వెయిట్ చేయక తప్పదు. ఆర్సీబీ టీమ్ ఇప్పుడు కొత్త శకంలోకి అడుగు పెడుతోంది. వచ్చే మూడేళ్ల పాటు జట్టును సమర్థంగా నడపడం చాలా అవసరం. ఈ త్రీ ఇయర్ సైకిల్‌లో బెంగళూరు అభిమానులను తప్పకుండా ఆకట్టుకుంటాం' అని ఆండీ ఫ్లవర్ చెప్పుకొచ్చాడు. కెప్టెన్ ఎంపిక గురించి ఇప్పుడే మాట్లాడటం తొందరపాటు అవుతుందన్న ఆర్సీబీ హెడ్ కోచ్.. దీనిపై ఇంకా పూర్తిస్థాయి చర్చలు జరగలేదని స్పష్టం చేశాడు. త్వరలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నాడు. కాగా, 2013లో బెంగళూరు కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్న కోహ్లీ.. 2016లో టీమ్‌ను రన్నరప్‌గా నిలిపాడు. 2021లో కెప్టెన్సీ నుంచి అతడు తప్పుకున్నాడు. అప్పటి నుంచి ప్లేయర్‌గా కొనసాగుతున్నాడు. అలాంటోడు మళ్లీ సారథి అయితే బాగుంటుందని అభిమానులు కోరుకుంటున్నారు. కెప్టెన్సీ రేసులో కోహ్లీ ఉన్నాడా? అనే అంశాన్ని ఆండీ ఫ్లవర్ ఖండించలేదు. కాబట్టి అతడే తదుపరి సారథి అని.. విరాట్ ఏం చెబితే అదే శాసనం అని సోషల్ మీడియాలో చేస్తున్నారు.

# జర్రుంటే సచ్చిపోతుండే.. డేవిడ్ భాయ్ అదృష్టం బాగుంది



ఆస్ట్రేలియా విధ్వంసకారుడు డేవిడ్ వార్నర్ కొంచెంలో బతికిపోయాడు. అతడి అదృష్టం బాగుండటంతో సేఫ్ అయ్యాడు. కాస్త అటు ఇటైనా డేవిడ్ భాయ్ ఫుల్ డేంజర్‌లో పడేవాడు. అసలు ఏమైందో ఇప్పుడు చూద్దాం..ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ డేవిడ్ వార్నర్ క్రీజులోకి అడుగు పెడుతున్నాడంటేనే అపోజిషన్ బౌలర్లు వణుకుతారు. బౌండరీల మోతతో ఎక్కడ తమ బెండు తీస్తాడోనని భయపడతారు. అతడి ఊచకోత నుంచి ఎలాగైనా తప్పించమని దేవుడ్ని కోరుకుంటారు. అంతలా ప్రత్యర్థులతో ఆడుకుంటాడు డేవిడ్ భాయ్. ఇలా అందర్నీ షేక్ చేసే వార్నర్.. ఒక బంతి దెబ్బకు వణికిపోయాడు. అతడు కొంచెంలో బతికిపోయాడు. అదృష్టం బాగుండటంతో సేఫ్ అయ్యాడు. కాస్త అటు ఇటైనా డేవిడ్ భాయ్ ఫుల్ డేంజర్‌లో పడేవాడు. అసలు వార్నర్‌కు ఏమైంది? అతడికి వచ్చిన ప్రమాదం ఏంటి? ఇది ఎక్కడ జరిగింది? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం..బ్యాట్ విరగడంతో..!బిగ్‌బాష్ లీగ్‌లో డేవిడ్ వార్నర్ కొద్దిలో బతికిపోయాడు. ఈ లీగ్‌లో భాగంగా హెూబర్ట్ వేదికగా సిడ్నీ థండర్, హెూబర్ట్ హరికేన్స్ మధ్య శుక్రవారం ఓ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో సిడ్నీ సారథి వార్నర్ గాయపడ్డాడు. ప్రత్యర్థి బౌలర్ రిలే మెరిడిత్ బౌలింగ్‌లో ఆఫ్ సైడ్ పడిన బంతిని బలంగా బాదాడు వెటరన్ బ్యాటర్. అయితే దాన్ని కొట్టే క్రమంలో అతడి బ్యాట్ విరిగింది. క్రికెట్‌లో బ్యాట్లు విరగడం కామనే. విరిగిన బ్యాట్లు ఫీల్డర్లు, బౌలర్ల మీద పడి గాయపర్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే వార్నర్ విషయంలో అలా కాదు.. విరిగిన బ్యాట్ వల్ల అతడి ప్రాణాలే పోయేవి.గండం గట్టెక్కిన వార్నర్!బంతిని టైమింగ్ చేసే సమయంలో బలంగా బాదడంతో వార్నర్ బ్యాట్ విరిగింది. అయితే షాట్ కంప్లీట్ చేసే సమయంలో బ్యాట్‌ను కాస్త వెనక్కి తీసుకెళ్లగా.. విరిగిన బ్యాట్ ముక్క వెళ్లి వార్నర్ మెడ, హెల్మెట్‌కు బలంగా తాకింది. దీంతో అతడు నొప్పితో విలవిల్లాడాడు. బంతి తాకడంతో కాసేపు కింద కూర్చుండిపోయాడు. కాసేపటికి కోలుకున్న వార్నర్.. హమ్మయ్య బతికిపోయాను అనుకున్నాడు. ఆ తర్వాత అతడు బ్యాటింగ్ కొనసాగించాడు. ఈ వీడియో చూసిన నెటిజన్స్.. జర్రుంటే సచ్చిపోతుండే అని కామెంట్స్ చేస్తున్నారు. జాగ్రత్తగా ఆడు వార్నర్ అని సూచిస్తున్నారు. మెడ మీద ఇంకా బలంగా తాకితే పరిస్థితి దారుణంగా ఉండేదని అంటున్నారు. కాగా, ఇంటర్నేషనల్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన డేవిడ్ భాయ్.. కేవలం లీగ్స్‌లో ఆడుతున్నాడు. ఐపీఎల్-2025 ఆక్షన్‌లో అన్‌సోల్డ్‌గా మిగిలిపోయిన డేవిడ్ భాయ్.. బిగ్‌బాష్ లీగ్‌లో రచ్చ చేస్తున్నాడు. భారీ స్కోర్లతో బౌలర్ల బెండు తీస్తున్నాడు.

## స్వామీజీ ఆశీస్సులు.. కోహ్లీకి తిరుగులేదు.. ఇక ఊచకోత మొదలు

క్రీడాకారులు, సినీ తారలు, రాజకీయ నేతలు.. ఇలా చాలా మంది పాపులర్ సెలెబ్రిటీలు ఫెయిల్యూర్స్‌లో ఉన్నప్పుడు ఎక్కువగా దైవ దర్శనాలు చేస్తుంటారు. సాధారణ ప్రజల్లాగే వాళ్లూ మొక్కులు చెల్లించుకోవడం, కొత్త కోరికలు కోరుకోవడం, వైఫల్యాల నుంచి బయటపడేలా చూడమని దేవుడ్ని ప్రార్థించడం లాంటివి చేస్తుంటారు. ఇందుకు టీమిండియా క్రికెటర్లు కూడా మినహాయింపేమీ కాదు. 140 కోట్ల మంది భారతీయుల ఆశల్ని భుజాల మీద మోసే ప్లేయర్ల మీద ఎన్నో అంచనాలు, ఒత్తిళ్లు ఉంటాయి. అందుకే ఒక్కోసారి వాళ్లూ సరిగ్గా రాణించలేకపోతారు. అలాంటి టైమ్‌లో తమను తాము రీఫ్రెష్ చేసుకునేందుకు, కొత్త ఉత్సాహంతో తిరిగొచ్చేందుకు ఆధ్యాత్మికతను ఆశ్రయిస్తుంటారు. టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కూడా ఇప్పుడు అదే పని చేస్తున్నాడు.ఫ్యామిలీతో కలసి..ఫామ్‌తో సతమతమవుతున్నాడు టీమిండియా సీనియర్ బ్యాటర్ కోహ్లీ. వరుస వైఫల్యాలతో తీవ్ర విమర్శలపాలవుతున్నాడు. న్యూజిలాండ్ సిరీస్, ఆస్ట్రేలియా టూర్‌లో అతడి ఆట చూసి అసలు విరాట్‌కు ఏమైందని అంతా ఆశ్చర్యపోయారు. అతడి పనైపోయింది.. మూటాముల్లె సర్దుకొని యంగ్‌స్టర్స్‌కు అవకాశాలు ఇవ్వాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తరుణంలో కోహ్లీ ఓ స్వామీజీని కలవడం ఆసక్తిని సంతరించుకుంది. సతీమణి



అనుష్క శర్మతో పాటు ఇద్దరు పిల్లలతో కలసి బృందావనంలోని ప్రేమానంద్ మహారాజ్‌ను కలిశాడు విరాట్. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఎవరీ ప్రేమానంద్ మహారాజ్?సత్సంగ్‌ల ద్వారా హైందవ మతంతో పాటు జీవన విధానం, విజయాలు-వైఫల్యాలు, కష్టాలు-సుఖాలు.. ఇలా ఎన్నో విషయాలపై ప్రసంగాలు ఇస్తుంటారు ప్రేమానంద్ మహారాజ్. ఆయన దర్శనం కోసం చాలా మంది ప్రముఖులు వస్తుంటారు. కోహ్లీ-అనుష్క కూడా 2023లో ఒకసారి ఆయన్ను కలిశారు. ఈ మధ్య వరుస ఫెయిల్యూర్స్ నేపథ్యంలో మరోసారి స్వామీజీ దర్శనానికి విచ్చేశారు. 'కోట్ల మంది భారతీయుల కలల్ని కోహ్లీ మోస్తున్నాడు. అతడు సక్సెస్ అవడం ఎంతో అవసరం. అతడు బాగా ఆడితే దేశం మొత్తం సంతోషంలో మునిగిపోతుంది' అని ప్రేమానంద్ చెబుతూ విరాట్‌లో ధైర్యం నూరిపోశారు. ఇది చూసిన నెటిజన్స్.. కింగ్‌కు ఇక తిరుగులేదని అంటున్నారు. అతడి బ్యాట్ నుంచి ఇక పరుగుల వరద పారడం ఖాయమని.. మళ్లీ పాత కోహ్లీని చూస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో స్వామీజీని కలిశాక అతడు బ్యాట్‌తో చెలరేగాడని.. ఇప్పుడు అదే రిపీట్ అవబోతోందని కామెంట్స్ చేస్తున్నారు.

## కొత్తవాళ్లు కొట్టేశారు

**రాజ్‌కోట్:** విజయాల జోరును భారత మహిళలు కొనసాగిస్తున్నారు. ఐర్లాండ్‌తో శుక్రవారం జరిగిన తొలి వన్డేలో ఆరు వికెట్లతో ఘన విజయం సాధించారు. మూడు మ్యాచ్‌లసిరీస్‌లో 1-0 ఆధిక్యం అందుకున్నారు. అంతగా అనుభవంలేని ప్రతికా రావల్ (89), తేజల్ హసబ్నిస్ (53 నాటౌట్) అర్ధ సెంచరీలతో సత్తా చాటగా, కెప్టెన్ మంధాన (29 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 41) మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. దాంతో 239 పరుగుల లక్ష్య ఛేదనను భారత్ 34.3 ఓవర్లలో 241/4 స్కోరు చేసి ముగించింది. అంతకుముందు ఐర్లాండ్ 50 ఓవర్లలో 238/7 స్కోరు చేసింది. కెప్టెన్ గాబీ లూయిస్ (92), లీ పాల్ (59) హాఫ్ సెంచరీలు సాధించారు. ప్రియా మిశ్రా రెండు వికెట్లు పడగొట్టింది. ప్రతిక 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది.ప్రతిక, తేజ శతక భాగస్వామ్యం: మోస్తరు ఛేదనలో



మంధాన, ప్రతిక దూకుడైన ఆరంభం ఇచ్చారు. ఓవర్‌కు ఏడు పరుగుల చొప్పున మొదటి వికెట్‌కు 70 పరుగులు జోడించారు. వెస్టిండీసతో గత టీ20, వన్డే సిరీసల్లో అద్భుత బ్యాటింగ్‌తో అదరగొట్టిన మంధాన అంతగా అనుభవంలేని ఐర్లాండ్ బౌలర్లను ఆడేసుకుంది. ముఖ్యంగా పేసర్ డెంప్సీ వేసిన ఎనిమిదో ఓవర్‌లో 4,6,4తో స్మృతి కదం తొక్కింది. అయితే అర్ధ శతకానికి చేరువైన మంధానాను సార్జంట్ క్యాచవుట్ చేసింది. హర్లీన్ డియోల్ (20), జెమీమా రోడ్రిగ్స్ (9) త్వరగా నిష్క్రమించడంతో 46 పరుగుల తేడాతో భారత్ మూడు వికెట్లు చేజార్చుకుంది. కానీ..చెరో నాలుగేసి అంతర్జాతీయ మ్యాచ్‌ల అనుభవమే కలిగిన ప్రతికా రావల్, తేజల్ ఎంతో పరిణతితో ఆడి భారత ఇన్నింగ్స్‌ను నడిపించారు. ఈక్రమంలో నాలుగో వికెట్‌కు 84 బంతుల్లో 116 పరుగులు జోడించి జట్టును విజయ పథాన నడిపించారు.
ఆ ఇద్దరు ఆదుకున్నారు: టాస్ నెగ్గి ఐర్లాండ్ మొదట బ్యాటింగ్ చేపట్టగా..భారత బౌలర్ల ధాటికి 56/4తో తీవ్ర ఇబ్బందుల్లో పడింది. కానీ లూయిస్, పాల్ ఐదో వికెట్‌కు 117 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. భారత ఫీల్డింగ్ చెత్తగా ఉండడం కూడా ఈ జోడీకి కలిసి వచ్చింది. మన ఫీల్డర్లు మూడు క్యాచ్‌లు వదిలే

## జడ్డూకు చోటు దక్కేనా!యువ ఆటగాళ్లపై దృష్టి

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌లో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాది ప్రత్యేక స్థానం. బౌలింగ్, బ్యాటింగే కాకుండా అద్భుతమైన ఫీల్డర్‌గా పేరు తెచ్చుకున్నాడు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో తను కేవలం సుదీర్ఘ ఫార్మాట్‌కే పరిమితమయ్యేలా కనిపిస్తున్నాడు. ఎందుకంటే ఇప్పటికే జడ్డూ టీ20లకు వీడ్కోలు పలకగా.. తాజాగా వన్డేల్లోనూ అతడిని కొనసాగించడంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ నెలలో ఇంగ్లండ్‌తో జరిగే పరిమిత ఓవర్ల సిరీసలతో పాటు ఫిబ్రవరి 19 నుంచి జరిగే చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టును ప్రకటించాల్సి ఉంది. అంతేకాకుండా 2027 వరల్డ్‌కప్‌ను కూడా దృష్టిలో ఉంచుకుని యువ ఆటగాళ్లకు స్థానం కల్పించాలి. ఈనేపథ్యంలో జడ్డూకు చోటు దక్కడం కష్టమేనన్న వార్తలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు 2023 వన్డే వరల్డ్‌కప్ తర్వాత 50



ఓవర్ల ఫార్మాట్‌లో అతను జట్టుకు ఆడింది లేదు. అలాగే ఆల్‌రౌండర్ విభాగంలో జడ్డూకు అక్షర్, సుందర్, దూబే, రియాన్ పరాగ్ గట్టి పోటీ ఇస్తున్నారు. హార్దిక్‌కు ఎలాగూ బెర్త్ ఖాయమే. దీనికి తోడు ఇటీవలి ఆస్ట్రేలియా పర్యటనలోనూ జడేజా ఆకట్టుకోలేకపోయాడు. అతను ఆడిన మూడు టెస్టుల్లో తీసింది నాలుగు వికెట్లే. బ్యాటింగ్‌లో మాత్రం ఓ అర్ధసెంచరీ చేశాడు. అందుకే భవిష్యత్ టోర్నీల్లో జడ్డూ లేకుండానే ముందుకు వెళ్లాలని సెలెక్టర్లు భావిస్తున్నట్టు బోర్డు వర్గాల సమాచారం. అయితే ఇంగ్లండ్‌తో ఆడబోయే టెస్టు సిరీస్‌లో మాత్రం జడేజా స్థానానికి ఢోకా ఉండకపోవచ్చు. కాగా, మిడిలార్డర్‌లో అనుభవజ్ఞుడైన ఆటగాడు లేకపోవడం అతడికి కలిసొచ్చే అంశం. మరోవైపు అదృష్టం బాగుంటే అతను చాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడే అవకాశం లేకపోలేదన్నది కొందరి అభిప్రాయం. ఎందుకంటే ఈ మెగా టోర్నీలో భారత్ ఆడే మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగనున్నాయి. అక్కడి పిచ్‌లు ఎక్కువగా స్పిన్నర్లకే అనుకూలిస్తుంటాయి. దీంతో అపార అనుభవం కలిగిన వెటరన్ జడేజా జట్టులో ఉంటే సహాయకంగా ఉంటుందని సెలెక్టర్లు భావిస్తే మాత్రం అతను కూడా దుబాయ్ విమానం ఎక్కే ఆస్కారం ఉంది.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సుకుమార్ బర్త్‌డే.. 'పుష్ప 2 ది రూల్' నుంచి స్పెషల్

టాలీవుడ్ అగ్ర దర్శకుడు సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్' అర్జున్ కథానాయకుడిగా నటించగా.. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించింది. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ డూపర్ హిట్ అందుకోవడమే కాకుండా రూ.1850 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా ఈ సినిమాను చైనాలో కూడా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.ఇదిలావుంటే నేడు దర్శకుడు సుకుమార్




పుట్టినరోజు. ఈ సందర్భంగా సినీ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అయితే తాజాగా పుష్ప మేకర్స్ కూడా సుకుమార్‌కి బర్త్‌డే విషెస్ తెలుపుతూ స్పెషల్ వీడియోను పంచుకున్నారు. ఈ వీడియోలో పుష్ప 2 కోసం సుకుమార్ ఎంత కష్టపడ్డాడో చూపించడంతో పాటు అల్లు అర్జున్, రష్మిక, శ్రీలీల, గణేష్ ఆచార్య లాంటి వారు సుకుమార్‌తో తమకున్న అనుభవం గురించి పంచుకున్నారు. ప్రస్తుతం వైరల్ చూసేయండి.

# అప్పటివరకు సినిమాలకు దూరం.. నటుడు అజిత్ షాకింగ్ నిర్ణయం

తమిళ అగ్ర నటుడు అజిత్ తన అభిమానులకు షాక్ ఇచ్చాడు. తాను రేస్ పోటీలు పూర్తయ్యేవరకు సినిమాలకు దూరంగా ఉండబోతున్నట్లు వెల్లడించాడు. అజిత్?కు కారు రేసింగ్ అంటే చాలా ఇష్టమన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే 'అజిత్ కుమార్ రేసింగ్' అనే పేరుతో ఒక టీంను ఏర్పాటు చేశాడు. అయితే అజిత్ ప్రాక్టీస్ చేస్తున్న కార్ రేస్ ఈ నెల జనవరి 12న ప్రారంభం కానుంది. దుబాయ్ వేదికగా జరుగనున్న ఈ రేసింగ్ పోటీలు రెండు రోజులు జరుగనుండగా.. దీనికోసం డై అండ్ నైట్ శ్రమిస్తున్నాడు. ఇటీవలే ప్రాక్టీస్ రేస్‌లో భాగంగా అజిత్ నడుపుతున్న కారు యాక్సిడెంట్ కూడా అయ్యింది. ఈ ప్రమాదంలో కారు బాగా దెబ్బతిన్నప్పటికీ అజిత్‌కి ఎటువంటి గాయాలు కాకుండా బయట పడ్డాడు. అయితే ఈ రేసు రేపు జరుగతుండగా..తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ఒక కారు రేసింగ్ టీం ఓనర్‌గా ఉన్న నేను రేసింగ్ సీజన్



మొదలయ్యే వరకు ఎలాంటి సినిమా కాంట్రాక్ట్‌పై సంతకం చేయనని చెప్పారు. అక్టోబర్ నుంచి మార్చి వరకు నటించాలనేది ప్లాన్ అని.. ఇప్పుడు తాను డ్రైవర్‌గానే కాకుండా టీమ్ ఓనర్‌గా కూడా రేసింగ్ టీంలో భాగమవ్వాలని భావిస్తున్నట్లు అందుకే రేసింగ్ పోటీలు పూర్తయ్యేవరకు సినిమాలకు దూరంగా ఉండబోతున్నట్లు వెల్లడించాడు.అజిత్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆయన విడా ముయార్చి సినిమాతో పాటు గుడ్ బ్యాడ్ అగ్లీ అనే సినిమాలో నటిస్తున్నాడు. విడా ముయార్చి సంక్రాంతి రాబోతున్నట్లు ప్రకటించి కొన్ని కారణాల వలన వాయిదా పడింది. మగిల్? తిరుమేని దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో నటిస్తుంది.

# తెల్ల కల్లు, మటన్ వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజలకు క్షమాపణలు తెలిపిన దిల్ రాజు



ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు తెలిపాడు. తనకు తెలంగాణ కల్చర్ అంటే ఇష్టమని అందుకు మన దావత్‌ల గురించి చెబుతూ తెల్ల కల్లు, మటన్ అని ప్రస్తావించినట్లు దిల్ రాజు వివరణ ఇచ్చాడు. ఈ సందర్భంగా ఒక వీడియో విడుదల చేశాడు.దిల్ రాజు నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. వెంకటేశ్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. అనిల్ రావిపూడి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే మూవీ విడుదల సందర్భంగా దిల్ రాజు హోం టౌన్ అయిన నిజామాబాద్‌లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో దిల్ రాజు మాట్లాడుతూ.. ఆంధ్రాలో సినిమాకు ఓ వైబ్ ఇస్తారు. మన దగ్గర (తెలంగాణలో) కల్లు, మటన్ కు వైబ్ ఇస్తాం. చలికాలం చెట్లలోకి పోయి కల్లు తాగుదాం అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయితే దిల్ రాజు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో పాటు తెలంగాణ ప్రజలంటే తాగుబోతులా అంటూ దిల్ రాజు అనడం కరెక్ట్ కాదని ఈ విషయంలో దిల్ రాజు వెంటనే క్షమాపణలు చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.అయితే తాను చేసిన వ్యాఖ్యలపై దిల్ రాజు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు తెలిపాడు. అందరికీ నమస్కారం మొన్న ఈ మధ్య నిజామాబాదులో మేము సంక్రాంతికి వస్తున్నాం ఈవెంట్ చేయడం జరిగింది అది నిజామాబాద్ పట్టణంలో ఫస్ట్ టైం ఇంతకు ముందు ఎప్పుడు మన దగ్గర సినిమా ఈవెంట్స్ పెద్దగా జరగవు. ఒకసారి ఫిదా సక్సెస్ మీట్ ఒకటి పెట్టాం మళ్లీ ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం చేశాం. అంటే నిజామాబాద్‌తో నాకున్న అనుబంధం అలాంటిది నిజామాబాద్ జిల్లా వాసిగా అక్కడ ఈ సినిమా ఈవెంట్ చేయాలని చేశాను. అయితే ఆ ఈవెంట్‌లో నేను మన కల్చర్‌లో ఉండే మన దావత్ గురించి మటన్ అలాగే తెల్ల కల్లు గురించి సంబోధించాను. అయితే ఈ వ్యాఖ్యలు వివాదాస్పదం అవుతాయి అని అనుకోలేదు. తెలంగాణ మన కల్చర్ మన దావత్‌ని నేను మిస్ అవుతున్నాను. అందుకే అలా చెప్పాను.అయితే ఈ మాటల వలన మీరు ఇబ్బంది పడి ఉంటే నన్ను క్షమించండి ఎందుకంటే నా ఉద్దేశం అది కాదు. ఇది ఎందుకు చెబుతున్నాను అంటే నేను నిజామాబాద్ జిల్లా బాన్సువాడలో ఫిదా అనే సినిమాను చేసి తెచ్చుకున్నాను.

# ఇంటికి వచ్చిన అభిమానులకు భోజనం పెట్టి పంపించిన రామ్ చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్ బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటి రోజే రూ.186 కోట్ల వసూళ్లను రాబట్టి రికార్డు సృష్టించింది.అయితే ఈ సినిమా ఇంతటి విజయం సాధించిన సందర్భంగా మెగా అభిమానులంతా కలిసి రామ్ చరణ్ ఇంటికి పోటెత్తారు. అభిమానుల రాకతో మెగా కంపౌండ్ మొత్తం సందడి సందడిగా మారింది. రామ్ చరణ్ కూడా తన భవనం పైన





నుంచి అభిమానులను పలకరించాడు. అయితే ఎంతోదూరం నుంచి వచ్చిన అభిమానుల కోసం రామ్ చరణ్ భోజనం ఏర్పాటు చేశాడు. అభిమానులకు ఏం కావాలో దగ్గరుండి చూసుకోమని రామ్ చరణ్ తన సిబ్బందికి చెప్పినట్లు తెలుస్తుంది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో అలరించాడు.

# సౌత్ వాళ్లు తిండి అయినా మానేస్తారు కానీ సినిమాలు చూడడం మానరు : రాశి ఖన్నా

'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కోలుస్తారు. సినిమా విడుదల అప్పుడు పండుగల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు. అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పుకోచ్చింది.



# ప్రభాష్ అభిమానులకు షాకింగ్ న్యూస్..! ఏప్రిల్‌లో 'రాజా సాబ్' వచ్చేది డౌటే..!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న చిత్రం 'ది రాజా సాబ్'. ఈ మూవీకి మారుతి దర్శకత్వం వహిస్తుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి కీలక అప్‌డేట్ ఒకటి టాలీవుడ్‌లో చక్కర్లు కొడుతున్నది. వాస్తవానికి ఈ ది రాజా సాబ్ మూవీని ఏప్రిల్ 10న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ప్రస్తుతం సినిమా విడుదల వాయిదా పడినట్లు తెలుస్తున్నది. ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్న వ్యక్తి ఒకరు ఈ విషయాన్ని వెల్లడించారు. కల్కి ఏడీ 2898 ఏడీ తర్వాత ప్రభాస్ నటిస్తున్న చిత్రంపై భారీగానే అంచనాలున్నాయి. ది రాజా సాబ్ సినిమా వాయిదా పడిందన్న సమాచారంతో ప్రభాస్ అభిమానులు నిరాశకు గురవుతున్నారు.ప్రస్తుతం, మూవీని రిలీజ్ వాయిదాపడిందని.. త్వరలోనే కొత్త తేదీని ప్రకటించనున్నట్లు సదరు వ్యక్తి తెలిపారు. రిలీజ్ వాయిదాకు కారణాలు మాత్రం ఆయన వెల్లడించలేదు. అయితే, సంక్రాంతి సందర్భంగా మూవీ నుంచి స్పెషల్ పోస్టర్‌ని రిలీజ్ కానుందని పేర్కొన్నారు. ఈ మూవీలో బాలీవుడ్ సీనియర్ నటుడు సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తుండగా.. మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. మాళవికా మోహనన్‌కు తెలుగులో ఇదే తొలి చిత్రం కావడం విశేషం. రాజా సాబ్ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నాడు.

# ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్.. సెట్స్‌పైకి వెళ్లేది అప్పుడే!

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్న విషయం తెలిసిందే. గత ఏడాది దేవర సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు తారక్. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా వరల్డ్ వైడ్‌గా రూ.500 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం కన్నడ స్టార్




దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ తారక్ సినిమా చేయబోతున్నాడు. గా రానున్న ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.ఈ క్రమంలోనే మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్ ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీ షూటింగ్‌ను సంక్రాంతి అనంతరం జనవరి 17 నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలుస్తుంది. కర్ణాటకలోని మంగళూరులో ఈ మూవీ షూటింగ్ తొలి షెడ్యూల్ స్టార్ట్ అవ్వనున్నట్లు ఇందులోనే ఎన్టీఆర్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు 7 నెలలలో ఈ సినిమా షూటింగ్‌ని కంప్లీట్ చేసి వచ్చే ఏడాది సంక్రాంతి లోపు సినిమాను తీసుకురావడానికి సమాచారం.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861